ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

నల్లగొండ

5

సోమవారం 6 జనవరి 2025

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.117	190	210
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.130	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 । కనిష్ఠం 18.0



మొదటి బహుమతి రావడం ఆనందంగా ఉంది

– వజ్జ దివ్య, మొదటి బహుమతి విజేత, నల్లగొండ జిల్లా

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో తానుమొదటిసారి పాల్గొని ప్రథమ బహుమతికి ఎంపిక కావడం సంతోషంగా ఉంది. ప్రతి ఏటా సంక్రాంతి పండుగకు ఆంధ్రజ్యోతి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మహిళలను ప్రోత్సహించడం ఆనందంగా ఉంది. ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. చదువు, ఉద్యోగం, ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది.



అత్తమ్మ నేర్పిన ముగ్గులతో గెలిచాను

– కూకుట్ల సువార్త, ప్రథమ బహుమతి, సూర్యాపేట జిల్లా

పెళ్లికి ముందు అంతగా ముగ్గులు రావు. పెళ్లి తర్వాత అత్తమ్మ ముగ్గులు నేర్పింది. ఆమె నేర్పిన ముగ్గును పోటీల్లో వేశాను. ప్రథమ బహుమతి రావడం ఆనందంగా ఉంది. గతంలో రెండు, మూడు సార్లు పాల్గొన్నా.. ఈసారీ గెలవడం సంతోషంగా ఉంది.



మహిళలను ప్రోత్సహించడం అభినందనీయం..

– విజయలక్ష్మి, ప్రథమ బహుమతి,యాదాద్రి భువనగిరి జిల్లా

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి, మహిళలను ప్రోత్సహించడం అభినందనీయం. ప్రతీ సంవత్సరం ముగ్గుల పోటీల్లో పాల్గొంటున్నా. ఇప్పటికే ద్వితీయ, తృతీయ బహుమతులు కూడా వచ్చాయి. మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తేనే భవిష్యత్ బాగుంటుంది.



జిల్లాకేంద్రంలోని ఎన్జీ కళాశాలల మైదానంలో ముగ్గులు వేస్తున్న మహిళలు

ముగ్గులను తన సెల్‌ఫోన్‌లో బందిస్తున్న యువతి

ఇలపై హరివిల్లు

» ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు » ఉత్సాహంగా ముగ్గులువేసిన మహిళలు

» జిల్లాలో వైభవంగా పోటీలు » సంస్కృతీసంప్రదాయాలు...సామాజిక అంశాల మేళవింపు

వజ్జ దివ్యకు ప్రథమ బహుమతి అందజేస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, 'ఆంధ్రజ్యోతి' బ్రాంచ్ మేనేజర్ దాసరి చంద్రశేఖర్‌రావు, యాడ్ మేనేజర్ కృష్ణమాచారి, స్పాన్సర్ నరందాసు సైదుబాబు, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివా‌స్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి

ఇలపై హరివిల్లు వెలిసింది. మహిళామణుల మునివేళ్లనుంచి జాలువారిన తీరొక్క చుక్క.. అందమైన రంగవల్లిగా రూపుదిద్దుకొని చూడముచ్చటగా మంత్రముగ్ధుల్ని చేసింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా.. సామాజిక అంశాల ఇతివృత్తాలను మేళవిస్తూ మహిళలు వేసిన చుక్కల ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఆదివారం జిల్లా కేంద్రంలో "ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల పోటీలు... గార్డెనింగ్ పార్ట్‌నర్ క్రాఫ్ట్‌వారి పెర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగిసెల్ వారి సెల్సియా(ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్)... లక్ష్మీప్రసన్న 2కే పెయింట్స్" సహకారంతో ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

- (నల్లగొండ-ఆంధ్రజ్యోతి)



సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడేలా 'ఆంధ్రజ్యోతి -ఏబీఎన్' ముత్యాలముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఆదివారం "ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల పోటీలు... గార్డెనింగ్ పార్ట్‌నర్ క్రాఫ్ట్‌వారి పెర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగిసెల్ వారి సెల్సియా(ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్), లక్ష్మీ ప్రసన్న 2కే పెయింట్స్" ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గత 25 సంవత్సరాలుగా ప్రతీ సంవత్సరం జిల్లా కేంద్రాల్లో అక్కా చెల్లెళ్ళ, ఆడపడుచుల కోసం ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్న ఏకైక చానల్, ఏకైక దినపత్రిక 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' అని అన్నారు. మంచి పండుగ వాతావరణంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత..

- మిగతా 8వ పేజీలో...



ముగ్గు వేస్తున్న చిన్నారి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3.60 లక్షల ఎకరాలకు సాగునీరందించే డిండి ఎత్తిపోతల పథకం పనులు ఇక వేగవంతంకానున్నాయి. ఈ పథకానికి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన ఏదుల రిజర్వాయర్‌నుంచి సాగునీటిని అందించే పనులను చేపట్టడానికి ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. శనివారం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో ఈ మేరకు ఈ పనులు చేపట్టేందుకు రూ.1800కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు ఆహ్వానించాలని కేబినెట్‌లో నిర్ణయించారు. ఈ పనులకు టెండర్లు పిలవడంతోపాటు, ప్రాజెక్టుకు అవసరమైన పర్యావరణ అనుమతులకోసం, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పూర్తిచేసేందుకు సమాంతరంగా కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ నిర్ణయించింది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి-నల్లగొండ)

ఏదుల-డిండి అనుసంధానానికి గ్రీన్ సిగ్నల్



» లైన్ అలైన్‌మెంట్‌కు కేబినెట్ ఆమోదం

» రూ.1800కోట్లతో టెండర్లు పిలిచేందుకు సమ్మతి

» పర్యావరణ అనుమతులూ వస్తే డిండి లిఫ్ట్‌కు సాఫీగా నీళ్లు

» అనుసంధానం, పెండింగ్ పనులు, పర్యావరణ అనుమతుల కృషికి సమాంతరంగా పనులు చేపట్టాలని నిర్ణయం

ఏదుల రిజర్వాయర్ నుంచి ఉల్పర బ్యారేజీవరకు అవసరమయ్యే లైన్ డిజైన్లకు మంత్రివర్గం శనివారం ఆమోద ముద్రవేసింది. వీటి నిర్మాణాలకు రూ.1800 కోట్ల అంచనాతో టెండర్లు పిలవాలని నీటిపారుదల శాఖ ప్రతిపాదనలను ఆమోదించింది. ఈనిర్మాణంలో భాగంగా ఏదుల రిజర్వాయర్ నుంచి 800 మీటర్ల అప్రోచ్ ఛానల్, 2.525 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్, తొమ్మిది మీటర్ల డయాతో 16 కిలోమీటర్ల టన్నెల్, మళ్లీ..

- మిగతా 7వ పేజీలో...



జిల్లా ఆస్పత్రి సిబ్బంది డిప్యుటేషన్ రద్దు చేస్తాం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ టౌన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్ర ఆస్పత్రి వైద్య సిబ్బంది డిప్యుటేషన్ రద్దు చేస్తామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో తాత్కాలిక భవన పనుల నిర్మాణానికి ఆదివారం భూమి పూజచేశారు. గర్భస్థ పరీక్షల నిమిత్తం ప్రతిరోజూ ఆస్పత్రికి వచ్చే గర్భిణులు, ప్రసవానికి ముందు ఆసుపత్రిలో చేరే వారు, వారి సహాయకులకు అనువుగా ఉండేందుకు తాత్కాలికంగా ఈ కేంద్రం నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి ఆసుపత్రిలోని పలు వార్డులు, విభాగాలను పరిశీలించారు. పోస్ట్‌నేటల్ వార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోస్ట్‌నేటల్ వార్డులో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏసీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసవం తర్వాత తల్లీ, బిడ్డల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు, ఇతర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఈ వార్డు ఉపయోగపడుతుందన్నారు. ఇందులో భాగంగా అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆస్పత్రిలో పనిచేసే పలువురు డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఇతర ప్రాంతాల్లో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నారని తెలుసుకున్న మంత్రి ఆస్పత్రి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిలోనే పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గైనిక్, జనరల్ సర్జన్, స్టాఫ్ నర్సుల కొరతను తీరుస్తామని ఆసుపత్రి యాజమాన్యానికి తెలిపారు. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో 60 మందికి డిప్యూటేషన్‌పై ఉన్నారని కలెక్టర్ తెలిపారని, వెంటనే సంబంధిత మంత్రి ద్వారా జాబితా తెప్పించుకొని వాటిని రద్దు చేస్తామని తెలిపారు. అవసరమైతే కొత్త రిక్రూట్‌మెంట్ ద్వారా నియమాకాలు చేపడతామని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మంచి సేవలు అందించే డాక్టర్‌కు ప్రతినెలా రూ. 15వేల పారితోషికం ఇచ్చే విధంగా ఇది వరకే ప్రకటించినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ పొట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జీజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ నగేష్, డాక్టర్ వందన, డాక్టర్ స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్ర ఆస్పత్రిలో అధికారులతో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

గిరిజన, ఆదివాసీలు చైతన్యంకావాలి

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

నాగార్జునసాగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గిరిజన, ఆదివాసీలు చైతన్యం కావాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీ విజయ విహార్ అతిథి గృహంలో ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించే అఖిల భారత గిరిజన ఆదివాసీల కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణా తరగతులను టీపీసీసీ అధ్యక్షుడు మహే‌ష్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ కొప్పుల రాజు, ఎంపీలు బలరాం నాయక్, రఘువీర్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గిరిజన ఆదివాసీల అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు, వారిని చైతన్యపరచడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. సాగర్‌లో వారం రోజులపాటు జరిగే శిక్షణ పొందిన నేతలు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయిలో గిరిజన ఆదివాసీలకు అవగాహన కల్పించాలన్నారు. గిరిజన, ఆదివాసీలు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత ఉద్యోగాలు పొందాలన్నారు. బౌద్ధమతానికి నిలయంగా ఉన్న సాగర్‌లో ఇలాంటి శిక్షణా తరగతులు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. దేశంలో గిరిజనులు, ఆదివాసీలకోసం కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.

దేశ సంపద సంపన్నవర్గాలకు.. : మహేష్‌కుమార్ గౌడ్

దేశంలో ఉన్న విలువైన సంపదను కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సంపన్న వర్గాలకు కట్టబెట్టాలని చూస్తోందని, అలాంటి ప్రయత్నం జరగకుండా వ్యతిరేకించే శక్తి ఒక్క రాహుల్ గాంధీకే ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర ఏర్పాటులో గిరిజన ఆదివాసీల పాత్ర కీలకమైందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు గిరిజన ఆదివాసీలకోసం అనేక చట్టాలను అమలు చేసిందన్నారు. జల్, జంగిల్, జమీన్ నినాదానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఈ నినాదంతో రాహుల్ గాంధీ పాదయాత్ర కూడా చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే పీసా చట్టం వచ్చిందన్నారు. గిరిజన, ఆదివాసీల హక్కులకోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే రోల్ మోడల్‌గా మారిందన్నారు. ఆదివాసీల హక్కులను బీజేపీ, బీఆర్ఎస్‌లు హరించివేస్తున్నాయన్నారు. మతం పేరుతో ఓట్లు అడుక్కునే..

- మిగతా 6వ పేజీలో...

భజనలతోనే త్వరగా దైవానుగ్రహం


ప్రవచనం చేస్తున్న గరికపాటి

భూదాన్‌పోచంపల్లి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): భజనలు, కీర్తనల ద్వారానే త్వరగా దైవానుగ్రహం పొందగలుగుతామని ప్రవచనకారుడు డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లిలోని పాండురంగ స్వామి భజనమండలి స్వర్ణోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న తెలుగు ఉమ్మడి రాష్ట్రాల స్థాయి భజన సంకీర్తన పోటీలు ఆదివారం ముగిశాయి. సనాతన ధర్మాలు పాటించే విధంగా వివిధ మార్గాలు ఉంటాయని, అందులో భజన కీర్తనలు ఒకటి అని అన్నారు. భజనల ద్వారా దైవానుగ్రహమే కాకుండా ఎంతో ఆరోగ్యాన్ని మానవుడు పొందుతాడని అన్నారు. ఉత్సవాల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, భజనమండలి అధ్యక్షుడు చక్రాల నర్సింహ, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్, భారత లవకుమార్, అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్, తెలంగాణ పద్మపురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగశాస్త్రి, కర్నాటి ధనుంజయ, సీత సత్యనారాయణ, బోగ స్వామి, చక్రాల నర్సింహ, పుప్పాల నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి : కుంభం

మానవుడు నేడు యాంత్రిక జీవనంలో ఒత్తిడికి లోనవుతున్నాడని అధిగమించేందుకు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భజనమండలి పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వనపర్తి జిల్లాకు చెందిన వీరభద్ర భజనమండలి(ప్రథమ), యాదగిరిగుట్టకు చెందిన వీర ప్రతాప మారుతి భజనమండలి(ద్వితీయ), వనస్థలిపురానికి చెందిన శ్రీవేంకటేశ్వర భజనమండలి(తృతీయ) బహుమతులు గెలుచుకున్నాయి.

రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కు

● కేఎన్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అభినవ్


చర్చావేదికలో మాట్లాడుతున్న అభినవ్

మిర్యాలగూడ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం కుల, మత, లింగ వివక్ష లేకుండా మనుషులందరికీ సమాన హక్కును ప్రసాదించిందని కుల నిర్మూలన పోరాట సమితి(కేఎన్‌పీఎస్) రాష్ట్ర కార్యదర్శి భూరం అభినవ్ అన్నారు. 75ఏళ్ల భారత 'రాజ్యాంగం-సవాళ్లు' అనే అంశంపై నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్‌లో ప్రోగ్రెసివ్ ఫోరం, జనవిజ్ఞాన వేదిక, సమూహ రైటర్స్ ఫోరం, విద్యావంతుల వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన చర్చావేదికలో మాట్లాడారు. 1927 నుంచి 47 వరకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా 20ఏళ్ల సుదీర్ఘ పోరాటం కొనసాగించారని, నీళ్ల కోసం దళిత, బహుజనులతో కలిసి మనువాదులతో పోరాడారని అన్నారు. పోరాటం దేశం ముందు పెద్ద సవాళ్లను ఉంచిందని దాని ఫలితంగా అంబేడ్కర్‌కు రాజ్యాంగ రచనా కమిటీలో చోటు దొరికిందని చెప్పారు. మనుధర్మ శాస్త్రం మనుషులను నాలుగు రకాలుగా వర్గీకరిస్తే, అంబేడ్కర్ రాజ్యాంగంలో మనుషులందరికీ సమాన హక్కులు కల్పించారన్నారు. వాట్సప్, సోషల్ మీడియాలో అంబేడ్కర్, రాజ్యాంగంపై జరుగుతున్న విషప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ జాడి రాజు అధ్యక్షతన జరిగిన సదస్సులో విద్యా వంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, ప్రోగ్రెసివ్ ఫోరం నాయకులు డాక్టర్ ముప్పా రామారావు, సమూహ రైటర్స్ ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్, ఉదయ, జనవిజ్ఞాన వేదిక నాయకలు కొండల్‌రెడ్డి, సుదర్శన్, తాళ్లపల్లి రవి, లింగానాయక్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి


మిర్యాలగూడ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇళ్లు, ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25లక్షల మంది పేదలు దరఖాస్తు చేసుకున్నారని, అర్హులైన వారందరికీ జనవరి 26లోగా ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరా రు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు రైతుల ఖాతా ల్లోకి రైతుభరోసా నిధులు వేయాలన్నారు. రైతు కూలీలకు ఇస్తామన్న రూ.12 వేలు షెడ్యూల్ ప్రకారం జమచేయాలన్నారు. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామన్న గతంలో ప్రకటించి ఇప్పుడు రూ.12 వేలకు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో సీపీఎం నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, పరుశరాములు, మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, శశిధర్‌రెడ్డి ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సైబర్ వల.. బాధితులు విలవిల

అచ్చం వారు సీబీఐ, ఈడీ అధికారుల్లా వ్యవహరిస్తారు. మీ వివరాలన్నీ చెప్పేస్తూ నిజమైన అధికారులే ఫోన్ చేస్తున్నట్లు నమ్మిస్తారు. మోసగాళ్లమనే అనుమానమే కలగకుండా వ్యవహరిస్తారు. మళ్లీ ఫోన్ చేస్తామని మీ అకౌంట్లు, ఫోన్ నెంబర్లు బ్లాక్ చేసి లక్షల రూపాయలు కాజేస్తారు. సైబర్ నేరగాళ్లు రోజుకో అవతారం ఎత్తిసొత్తు స్వాహా చేస్తున్నారు. నిత్యం సైబర్ నేరగాళ్లు ఏదో ఒక కొత్త మోసంతో మోసగిస్తున్నారు. ఉన్నతాధికారులు అటువంటి వ్యక్తుల కాల్స్ రాకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి, నేరేడుచర్ల)



సూర్యాపేట జిల్లా నేరేడుచర్లకు చెందిన ఓ వ్యక్తి నెంబర్‌ను హ్యాక్ చేసి స్టేట్‌బ్యాంకు పేరుతో రెండు రోజుల క్రితం మెసేజులు పంపించారు. అతని గ్రూపులు మొత్తం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా మార్చేశాడు. అంతే కాకుండా ఫోన్‌ను హ్యాక్ చేసి ఫోన్ పనిచేయకుండా చేశాడు. కేవలం ఇన్‌కమింగ్ కాల్ మాత్రమే వస్తుంది. ఆ కాల్‌ను కూడా సైబర్ నేరాడు కూడా రిసీవ్ చేసుకుంటుండడంతో సైబర్ కేటుగాళ్ల పనిఅని ఫోన్ స్విచ్ఛాఫ్ చేసేందుకు ప్రయత్నించినా ఫోన్ స్విచాఫ్ కాలేదు. దీంతో సిమ్‌ను తీసేసి తర్వాత ఫోన్ స్విచాఫ్ అయింది. సైబర్ నేరగాడు రాత్రంతా గ్రూపు పేర్లు మార్చివేసి గ్రూపుల్లో ఓటీపీలతో మెసేజ్‌లు పెడుతూనే ఉన్నాడు. మరునాడు ఉదయం సూర్యాపేట సైబర్ క్రైం పోలీస్ టీంకు ఫిర్యాదు చేశాడు.

డ్రగ్స్ పార్శిల్ దొరికిందంటూ...

నేరేడుచర్లకు చెందిన ఓ వ్యక్తికి 15రోజుల క్రితం పోలీస్ కమిషనర్ నంటూ ఫోన్ వచ్చింది. ఫోన్ ఎత్తడంతో 'నీ కుమారుడికి డ్రగ్స్ పార్శిల్ వచ్చింది.. ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పమంటే చెప్పకపోవడంతో నీకు కాల్ చేశా' అని ఓ సైబర్ నేరగాడు మాట్లాడాడు. భయపడిన సదరు వ్యక్తి తన కుమారుడు హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ చదువుతున్నాడని, అలాంటి వాడు కాదని చెప్పాడు. నీ కుమారుడిని కొడుతున్నాం నువ్వు ఫోన్‌లో విను అని బెదిరించారు. వైపు నుంచి 'నన్ను కొట్టవద్దంటూ ఏడుస్తుండడంతో సదరు వ్యక్తి భయపడి పోయాడు. రూ.25వేలు ఫోన్ పే చేస్తే పెడతాం.. లేకుంటే వదిలిపెట్టం అని చెప్పడంతో, తన వద్ద అంత డబ్బులేదని కొంత చెల్లిస్తాననడంతో చెల్లించమన్నారు. అతను ఫోన్ పే ద్వారా నగదు బదిలీ చేసేందుకు ప్రయత్నించగా బదిలీ కాక పోవడంతో లైన్‌లోనే ఉన్న సైబర్ నేరగాడికి విషయం చెప్పాడు. ఆఖరికి రూ.వెయ్యి పంపితే వదిలి పెడతాం అంటూ అవతల కొడుకును కొడుతున్నట్లు చేయడంతో భయపడి ఫోన్ కట్ చేసి.. తన కుమారుడికి ఫోన్ చేశాడు. తాను మంచిగానే ఉన్నానని చెప్పడంతో సదరు వ్యక్తి ఊపిరి పీల్చుకున్నాడు.

నగదు చెల్లించిన యువతి

నేరేడుచర్లకు చెందిన ఓ యువతి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండగా, నీవు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నావంటూ ఉదయం బెదిరింపు కాల్ వచ్చింది. ఇంట్లో వారికి తెలియజేస్తే నిన్ను జైలుకు పంపిస్తామని, నేను పోలీస్ ఆఫీసర్‌ను మాట్లాడుతున్న, వెంటనే మాకు లక్ష రూపాయలు చెల్లించాలంటూ బెదిరించారు. ఆ యువతి తనకు డ్రగ్స్ గురించి తెలియదని, నన్ను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారంటూ వాదించినా వినకుండా మీ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు మా వద్ద ఆధారాలు పంపించి నీకు డ్రగ్స్ వ్యాపారం ఉన్నట్లుగా పంపిస్తామని బెదిరించారు. దీంతో ఆ యువతి, కుటుంబ సభ్యులకు తెలియకుండా ఆమె తన అకౌంటులో రూ.70 వేలు మాత్రమే ఉన్నాయని, చెప్పడంతో ఆ డబ్బులు పంపితే వదిలేస్తానని చెప్పడంతో ఫోన్ పే ద్వారా నగదు పంపింపించింది. విషయం ఆమె వాళ్ల బాబాయికి తెలియజేయడంతో ఆయన వెంటనే 1930కు కాల్ చేసి, పోలీసులకు సమాచారం ఇచ్చాడు.

ఏఎస్‌ఐ అంటూ సైబర్ మోసం

నేరేడుచర్లలోని ఓ పెట్రోల్ బంకులో తాను ఏఎస్ మాట్లాడుతున్నని నేరేడుచర్ల ఎస్ఐ కుమారుడికి ఆరోగ్యం బాగోలేదంటూ నగదు ఇస్తాను, అర్జెంటుగా ఫోన్ పే చేయండి నేను బంకు వద్దకు వెళుతున్న అని చెప్పడంతో లక్ష రూపాయలు పెట్రోల్ బంకు యజమాని ఫోన్ పే చేశాడు. వెంటనే సైబర్ నేరగాడు ఫోన్ స్విచాఫ్ చేయడంతో మోసపోయానని తెలిసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

లోన్ చెల్లించాలని బెదిరింపులు

నేరేడుచర్లకు చెందిన ఆటోమొబైల్ షాపు యజమానికి ఫోన్‌చేసి 'నువ్వు నీ స్నేహితుడి లోన్‌కు జమానత్ ఉన్నావు.. అతను కట్టడం లేదు. నువ్వు చెల్లించాలి' అని చెప్పాడు. నీకు ఓటీపీ వచ్చింది చెప్పమంటూ డిసెంబరు 31వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వంద సార్లు వివిధ నెంబర్లతో ఫోన్ చేసి విసిగించాడు. అంతే కాక నీ అంతు చూస్తామంటూ పరుష పదజాలంతో బెదిరింపులకు దిగారు. అక్రం అనే బైక్ మెకానిక్‌ను కూడా ఇదే విధంగా బెదిరించడంతో అతను కూడా భయపడిపోయాడు. ఇరువురు అదే రోజు సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా 1930కు కాల్ చేయాలని సూచించారు.

ఫోన్ చేసి బెదిరించారు



నా కొడుకును అరెస్టు చేశామంటూ బెదిరించి నగదు గుంజాలని చూశారు. నా ఫోన్ పే పనిచేయక పోవడంతో నేను నగదు ట్రాన్స్‌ఫర్ చేయలేదు.

- రోశయ్య, నేరేడుచర్ల.

రుణం చెల్లించాలని వేధించారు



నా స్నేహితుడికి లోన్ ఉందని, నగదు చెల్లించడం లేదని, నేను జమానత్ ఉన్నానని, వెంటనే ఓటీపీ చెప్పాలంటూ వంద సార్లు కాల్స్ చేసి బెదిరించారు. నేను ఓటీపీ చెప్పలేదు. 1930కు ఎన్ని సార్లు చేసినా ఫోన్ పని చేయలేదు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తే, 1930కి కాల్ చేయాలన్నారు.

- నాగార్జున్, నేరేడుచర్ల.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్లగొండ క్రైం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ సూచించారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్/పెట్టుబడి పేరుతో మీతో పలు యాప్‌లను డౌన్‌లోడ్ చేయించి ప్రలోభ పెట్టి మీ బ్యాంకు ఖాతా నుంచి సర్వం దోచేస్తారని హెచ్చరించారు. ఇలాంటి ఘటన నల్లగొండ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల జరిగిందని, ఈ కేసులో ఓ బాధితుడికి సుమారు రూ. 2కోట్ల స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చేయి ంచి నకిలీ అధిక లాభాన్ని చూపి సైబర్ నేరగాళ్లు మోసగించారని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఇలాంటి ఇన్వెస్ట్‌మెంట్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సూచించా రు. సైబర్ నేరగాళ్లు సోష ల్ మీడియాను ఆసరాగా చేసుకుని చెప్పే మాటలు, పంపే మెసేజ్‌లను నమ్మి మోసపోవద్దన్నారు. సంఘటన జరిగిన వెంటనే సైబర్ నేరాలపై 1930కు ఫోన్ చేయాలని, లేకుంటే సైబర్ క్రైం ప్రభుత్వ వెబ్ సైట్‌లో నమోదు చేయాలని, దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

దైవ దర్శనం చేసుకుని వెళుతూ మృత్యుఒడికి

● కారులో ఇంటికి వెళ్తుండగా ప్రమాదం ● పగిడిపల్లి శివారులో ఢీకొన్న మరో కారు ● ఒకరు మృతి, ఐదుగురికి గాయాలు ● యాదాద్రిభువనగిరి జిల్లాలో ఘటన

భువనగిరి రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): దైవ దర్శనం చేసుకుని కారులో తిరిగి ఇంటికి వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో ఐదుగురికి గాయాలయ్యాయి. ఆదివారం యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలం పగిడిపల్లి శివారులో ఈ సంఘటన జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్లికార్జుననగర్ సమీపంలోని నెహ్రూనగర్ కాలనీకి చెందిన లోకాన్ వెంకటరమణ(50), అతని భార్య పుష్పలత, కూతురు అశ్రిత, అత్త కందుల అంజమ్మ, సోదరుడు శ్రీనివాస్‌రావు, ఆయన భార్య ప్రభావతి ఆదివారం ఉదయం 8:30 గంటల సమయంలో సొంత కారులో వచ్చి యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 3:45 గంటల సమయంలో తిరుగు ప్రయాణంలో భువనగిరి శివారులోని అనంతారం వద్ద భోజనం చేశారు. అక్కడి నుంచి సర్వీస్ రోడ్డు గుండా వస్తూ పగిడిపల్లి వద్ద హైదరాబాద్-వరంగల్ జాతీయరహదారిపై కారును యూ టర్న్ చేస్తూ దాటుతున్న క్రమంలో భువనగిరి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న మరో కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న వెంకటరమణకు చెందిన కారు బోర్లా పడడంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. కారులో ఉన్న వెంకటరమణ భార్య పుష్పలత, కుమార్తె అశ్రిత, అత్త అంజమ్మ, సోదరుడు శ్రీనివాస్‌రావు, అతని భార్య ప్రభావతి గాయాలపాలయ్యారు. గమనించిన స్థానికులు 108కు సమాచారం ఇచ్చారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జిల్లాకేంద్ర ఆసుపత్రికి తరలించారు. వెంకటరమణ సోదరుడు శ్రీనివాస్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న ట్లు భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో సంతోష్‌కుమార్ తెలిపారు. వెంకటరమణ సికింద్రాబాద్‌లోని రాణిగంజ్‌లోని ఓ దుకాణంలో ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. మృతుడి భార్య, కుమార్తె ఉన్నారు.



ప్రమాదంలో ధ్వంసమైన కారు, వెంకటరమణ(ఫైల్)

భగవద్గీత ప్రచారం



పెద్దవూర, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఉత్తరాయణం, భోగి, సంక్రాంతి విశిష్టతను తెలుపడానికి నల్లగొండ జిల్లా పెద్దవూర మండలంలోని చలకుర్తి గ్రామంలో ఆదివారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులు ఆచార్య ప్రబోధానం యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో పగిడిమర్రి వెంకటేశం, మేకల శ్రీనివాసులు, చంద్రమౌళి, చక్రధర్, సైదులు ఉన్నారు.

నేటినుంచి క్రీస్తు సాక్షాత్కార మహోత్సవాలు


విద్యుత్ దీపాలతో అలంకరించిన క్రీస్తు సాక్షాత్కార చర్చి ముఖద్వారం

కేతేపల్లి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలకేంద్రంలోని జపమాల మాత దేవాలయం(చర్చి)లో ఈ ఏడాది క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతి ఏటా జనవరి 5, 6, 7వ తేదీల్లో వార్షికోత్సవ వేడుకలను ముగ్గురు రాజులు(పెద్దపండగ)పండగ పేరిట పెద్దఎత్తున నిర్వహించడం ఆనవాయితీ. ఈ మహోత్సవానికి తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన క్రైస్తవ మత గురువులు, కన్యాస్త్రీలు, క్రైస్తవుల బంధువులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. 1956లో ఇక్కడ జపమాలమాత పేరిట చర్చి నిర్మించారు. నాటి నుంచి ఈ పండగను క్రైస్తవులు ప్రతి ఏటా జనవరి నెలలో ఘనంగా నిర్వహిస్తున్నారు.

ముగ్గురు రాజుల సంఘీక నాటకం లేకుండానే..

ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలిపే ముగ్గురు రాజుల సాంఘీక నాటకాన్ని మొదటి రోజు (5తేదీన) ప్రదర్శించాల్సి ఉంది. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేకంగా తయారు చేసిన బాణసంచా కాల్చడం ఆకర్షణగా నిలుస్తుంది. సుమారు ఏడు దశాబ్దాలపైబడిన ఈ చర్చి మరమ్మతుల కోసం పైకప్పును ఆరేడు నెలల క్రితం తొలగించారు. దీంతో ప్రతి ఆదివారం నిర్వహించే పూజా కార్యక్రమాలను చర్చి ఆవరణలో టెంట్ల కింద నిర్వ హిస్తూ వస్తున్నారు. చర్చి మరమ్మతుల విషయమై పెద్దల మధ్య వివాదం నెలకొని ఈ పనులు నెలల తరబడి ముందుకు సాగడం లేదు. పండగ సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో వెలుగులు విరజిమ్మాల్సిన చర్చి ప్రస్తుతం మొండిగోడలతో దర్శనమిస్తోంది. ఈ క్రమంలో పండగ నిర్వహించాల్సిరావడంతో స్థానిక చర్చి ఫాదర్ ఎం. ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో చర్చి కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలను ఈ ఏడాది రెండు రోజులకు(6,7తేదీల్లో) పరిమితం చేశారు. దీంతో 5వ తేదీన నిర్వహించాల్సిన ప్రత్యేకంగా తయారు చేయించిన బాణాసంచా మెరుపులు, ముగ్గురు రాజుల సాంఘీక నాటక ప్రదర్శన లేకుండా చేశారు. కేవలం 6న సామూహిక ప్రార్థనలు, మరియ మాత తేరు ప్రదర్శన ఉంటాయి. చివరి రోజు 7న కుల, మతాలకు అతీతంగా గ్రామంలోని అన్ని వర్గాల వారు కొవ్వొత్తులతో ప్రదర్శనగా వచ్చి ఏసుక్రీస్తుకు, మరియమాతకు కొవ్వొతులను సమర్పించే కార్యక్రమం ఉంటుంది. చర్చి ఆవరణలో గల ఏసుక్రీస్తు జన్మస్థలమైన పశువుల పాకను ఆకర్షణీయంగా తయారుచేశారు. వార్షికోత్సవాల సందర్భంగా వివిధ రకాల బొమ్మల దుకాణాలు వెలిశాయి. గ్రామంలో జాతర వాతావరణం నెలకొంది.



గిరిజన, ఆదివాసీలు చైతన్యం కావాలి




గిరిజన, ఆదివాసీల శిక్షణ తరగతులకు హాజరైన ప్రతినిధులు, మాట్లాడుతున్న మాజీమంత్రి కుందూరు జానారెడ్డి

(5వ పేజీ తరువాయి)

పార్టీలు దేశంలో ఉండటం దురదృష్టకరమన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలంటే అందరం కలిసి పనిచేయాలన్నారు. మాజీ మంత్రి, సీనియర్‌నేత కుందూరు జానారెడ్డి అడ్డా సాగర్ అని అన్నారు. ఆయన అనుభవంతోనే రాష్ట్రంలో ముందుకెళ్తున్నామని తెలిపారు.

తెలంగాణ కోసం సీఎం పదవి వద్దనుకున్న నాయకుడు జానారెడ్డి : బలరాంనాయక్, ఎంపీ

తెలంగాణ రాష్ట్రం కోసం సీఎం పదవిని వద్దనుకున్న నాయకుడు కుందూరు జానారెడ్డి అని మహబూబాద్ ఎంపీ బలరాంనాయక్ అన్నారు. జానారెడ్డికి సీఎం పదవిని అప్పగించే సమయంలో షబ్బీర్‌అలీతో కలిసి అజ్మీర్ దర్గాకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో కేంద్రమంత్రిగా ఉన్న తనకు పార్టీ అధిష్టానం బాధ్యత అప్పగించిందన్నారు. రాష్ట్రం ఏర్పడితే చాలని, సీఎం పదవి తర్వాత అని ఢిల్లీ పెద్దలకు చెప్పిన గొప్ప వ్యక్తి జానారెడ్డి అని పేర్కొన్నారు. జానారెడ్డి అనుభవంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళతోందన్నారు.

పీసా చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే : మాజీమంత్రి కుందూరు జానారెడ్డి

గిరిజన ఆదివాసీల కోసం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం పీసా(పంచాయతీస్ ఎక్స్‌టెన్షన్ యాక్ట్ ఫర్ షెడ్యూల్ ఏరియాస్) చట్టం తీసుకొచ్చిందని మాజీమంత్రి జానారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్మా ణంలో గిరిజన ఆదివాసీ తెగల పాత్రం ఎంతో ఉందన్నారు. గిరిజన ఆదివాసీల హక్కులపై అవగాహన వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గిరిజన ఆదివాసీల సంఘాల పట్ల నిబద్ధత కలిగి ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజన, ఆదివాసీల కోసం అనేక చట్టాలు తీసుకొచ్చిందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ తరుపున అన్ని స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేస్తాం : కొప్పుల రాజు

కాంగ్రెస్ పార్టీ తరుపున గిరిజన ఆదివాసీలతో అన్ని స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేస్తామని ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ కొప్పుల రాజు అన్నారు. ఆదివాసీలకు కాంగ్రెస్ వైపునకు తిప్పుకోవడానికి ఇలాంటి శిక్షణ తరగతులు దోహదపడతాయన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, మండల, గ్రామ స్థాయిలో గిరిజన ఆదివాసీలకు శిక్షణ కార్యక్రమాలు చేపడతామన్నారు. వారి హక్కులపై అవగాహన కల్పిస్తామన్నారు. పీసా చట్టంపై అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నా గెలుపులో గిరిజనులదే కీలక పాత్ర : ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

సాగర్ నియోజక వర్గంలో అత్యధిక మోజారిటీతో తాను గెలవడానికి గిరిజనులదే కీలక పాత్ర అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే గిరిజన ఆదివాసీ, వెనకబడిన తెగల వారు గుర్తుకు వస్తారన్నారు.

కాంగ్రెస్ పార్టీ గిరిజన ఆదివాసీలకు వెన్నంటే ఉంటుంది : ఎంపీ రఘువీర్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గిరిజన ఆదివాసీలను వెన్నంటే ఉంటుందని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. సాగర్‌లో అఖిల భారత గిరిజన ఆదివాసీల కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. వారం రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

● ఇటీవల మృతి చెందిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఎమ్మెల్యేలు జైవీర్‌రెడ్డి, బాలునాయక్, లక్ష్మారెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, నాయకులు నాగరాజు, శ్రీను, నరసింహారావు, మునినాయక్, నాగేశ్వర్‌నాయక్, శంకర్‌నాయక్, హరినాయక్, నాగేందర్‌నాయక్, సర్దార్, పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.


మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దీపాదాస్ మున్షి, మహేష్‌కుమార్‌గౌడ్, రఘువీర్‌రెడ్డి, కొప్పుల రాజు, జైవీర్‌రెడ్డి, బాలునాయక్, శంకర్‌నాయక్ తదితరులు

అంతా ఏకమై.. 'ఇథనాల్'పై పోరాటం

- సూర్యాపేట జిల్లాలో కొనసాగుతున్న ఆందోళనలు
- పంటపొలాలు బీడుగా మారుతాయని ఆవేదన
- ఎన్ఎంకే బయోఫ్యూయల్ ఇథనాల్ కంపెనీ ఎదుట నిరసనలు
- కంపెనీ అనుమతులు రద్దు చేయాలని ఉద్యమం
- మొదట విత్తనాల ఫ్యాక్టరీ అన్నారు.. తర్వాత ఇథనాల్ పరిశ్రమకు రంగం
- కంపెనీ పరిధిలో 10 గ్రామాల ప్రజాభిప్రాయం సేకరించాలంటున్న ప్రజలు



సూర్యాపేట జిల్లా మోతె మండలం రావిపహాడ్‌లో నిర్మాణంలో ఉన్న ఇథనాల్ కంపెనీలో బాయిల్‌అయ్యే డ్రమ్ములు

సూర్యాపేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా మోతె మండలంలోని రావిపహాడ్ గ్రామ సమీపాన 2019లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పారిశ్రామికవేత్తలు విత్తనాల కంపెనీ ప్రారంభిస్తామని రావిపహాడ్‌కు చెందిన రైతుల నుంచి 22 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలుచేశారు. అనంతరం పారిశ్రామికవేత్త 15 ఎకరాల చుట్టూ 10 అడుగుల మేర ప్రహరీ నిర్మించి అందులో బోర్లను వేసిన తర్వాత అక్కడ విత్తనాల కంపెనీకి బదులు ఎన్ఎంకే బయోఫ్యూయల్ ఇథనాల్ కంపెనీ ప్రారంభించడానికి ప్రభుత్వం నుంచి అనుమతులు తెచ్చుకుని 2022లో పనులు ప్రారంభించారు. నిర్మాణ పనులు కొనసాగుతుండడంతో పలువురు గ్రామస్థులు కంపెనీ గురించి వివరాలు సేకరించారు. ఈ పరిశ్రమ వల్ల ప్రమాదం ఉందని అడ్డుకుంటున్న సమయంలో కంపెనీ నిర్వాహకులు రావిపహాడ్ గ్రామపంచాయితీ వద్ద గ్రామసభ నిర్వహించారు. ప్రజల సమక్షంలో కంపెనీ నిర్మాణంకోసం సర్పంచ్‌తో పాటు 10 మంది వార్డు సభ్యులు, గ్రామస్థులు కార్యదర్శితో కలిసి తీర్మాణంచేసి ఇవ్వడంతో వేగంగా పనులు జరుగుతున్నాయి. కానీ కంపెనీ చుట్టుపక్కల ఉన్న గ్రామాలనుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకపోవడంతో ఈ కంపెనీ నిర్మాణం నిలిపివేయాలని ఆందోళన చేస్తున్నారు.

రూ.200 కోట్లతో కంపెనీ నిర్మాణం

ఈ ఇథనాల్ కంపెనీ నిర్మాణం సుమారు రూ.200కోట్లతో చేపడుతున్న భారీ పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం నుంచి 70శాతం సబ్సిడీ వస్తున్నట్లు నిర్వాహకులు తెలుపుతున్నారు. ఇథనాల్ కంపెనీ నిర్వహించాలంటే నూకలు, బియ్యం, మొక్కజొన్న, విత్తనాలతోపాటు కుళ్లిన చెరుకును ఉపయోగిస్తారు. వీటిని బాయిల్డ్ చేసేందుకు పెద్దఎత్తున ట్యాంకులను నిర్మిస్తారు. వీటి ద్వారా ఇథనాల్ రావాలంటే రోజూ లక్షల లీటర్ల నీరు అవసరమవుతుంది. ఈ నీటిని రావిపహాడ్‌కు సుమారు 10 కిలో మీటర్ల పరిధిలో ఉన్న పాలేరు రిజర్వాయర్ నుంచి పైపుల ద్వారా తరలించేందుకు సిద్ధంచేస్తున్నారు. ప్రతిరోజూ బాయిల్డ్ అయిన వాటి నుంచి లక్ష లీటర్ల పైబడి ఇథనాల్ బయటకు వస్తుంది. వీటిని పెట్రోల్‌లో కలిపేందుకు ఉపయోగిస్తారు. రైతులకు పంటలు సాగుచేసుకునేందుకు ఉపయోగించాల్సిన నీరు ఇథనాల్ ఫ్యాక్టరీకి ఏవిధంగా అందిస్తారని ఆయా గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు. 10 కిలోమీటర్ల నుంచి వస్తున్న పైపులను వేయకుండా ఎక్కడికక్కడే అడ్డుకుంటామని సర్వారం, కూడలి, రావిపహాడ్ గ్రామాల రైతులు చెబుతున్నారు.

> అసలే ఈ గ్రామాలు అభివృద్ధిలో వెనుకబడి ఉన్నాయి. రెక్కాడితే గాని, డొక్కాడని పేద బతుకులు ఇక్కడ నివసిస్తుంటాయి. ఉన్న అరకొర భూమినే నమ్ముకున్న కుటుంబాలెన్నో, ఇలాంటి ఎన్నో జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతాయన్న పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకు గురిచేస్తోంది. సూర్యాపేట జిల్లా మోతె, ఆత్మకూరు(ఎస్) మండలాల్లోని భూములు బీడుగా మారి, తినేందుకు పంటలు, తాగేందుకు నీరు కూడా దొరకదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. సూర్యాపేట జిల్లా మోతె, ఆత్మకూర్(ఎస్) మండలాల్లోని పల్లెలకు ఇథనాల్ పరిశ్రమ భయం పట్టుకుంది. దీంతో వారికి కంటిమీద కునుకు లేకుండా అయింది. తమకు కనీసం సమాచారం ఇవ్వకుండా ఫ్యాక్టరీని ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ పరిశ్రమ నిర్మాణం మాకొద్దు అంటూ పరిశ్రమ చుట్టుపక్కల ఉన్న 10 గ్రామాల ప్రజలు, రైతులు ఏకమై నెల రోజులుగా ఉద్యమిస్తున్నారు. వీరికి తోడు వామపక్షాలు అఖిలపక్షాలతో కలిసి గ్రామాల్లో ప్రజలకు ఈ ఫ్యాక్టరీ నిర్మాణంతో జరిగే అనర్థాలను వివరిస్తూ ప్రజలను ఒక్కతాటిపైకి తెస్తున్నారు.

చర్చనీయాంశంగా మారిన ఇథనాల్ పరిశ్రమ

రాష్ట్రంలో రసాయన పరిశ్రమల ఏర్పాట్లపై నిత్యం ఏదో చోట ఆందోళనలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఇదే సమయంలో సూర్యాపేట జిల్లాలో సైతం ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం ఆపాలని సీపీఐఎమ్ఎల్(మాస్‌లైన్) మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తదితరులు పరిశ్రమ ఎదుట ఆందోళనలు చేపట్టి ధర్నాను నిర్వహించారు. ధర్నాకు వచ్చిన మహిళలు గేట్లను ధ్వంసంచేసిన సంఘటనలు చోటుచేసుకోవడంతో సూర్యాపేట జిల్లా రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. మోతె మండల ప్రజలతో పాటు ఆత్మకూర్(ఎస్) మండల ప్రజలు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమ్రోసీ, మాస్‌లైన్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు రావిపహాడ్, సర్వారం, కూడలి, శెట్టిగూడెం గ్రామాల మాజీ సర్పంచ్‌లు, రైతులతో కలిసి సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. వీటితోపాటు అఖిలపక్షం నాయకులు కంపెనీ చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతీ రోజు గ్రామాల్లో పర్యటిస్తున్నారు.

కంపెనీ నిర్మాణం చేపడితే ఆందోళనలు తప్పవు

రావిపహాడ్ రెవెన్యూ పరిధిలో కంపెనీ నిర్మాణంకోసం అనుమతులు పొందారు తప్ప పక్క గ్రామాల నుంచి ఏవిధమైన ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టలేదు. మోతె మండలం సర్వారం, రామునితండ, అప్పన్నగూడెం, కూడలి, ఆత్మకూర్(ఎస్) మండలం శెట్టిగూడెం, కొత్తగూడెం గ్రామాలకు చెందిన రైతుల భూములు ఈ ఇథనాల్ కంపెనీకి ఆనుకుని ఉన్నాయి. వారికి విత్తనాల కంపనీ అని చెప్పడంతో ఆందోళన చేపట్టలేదు. ఇథనాల్ కంపెనీ నిర్మాణం అని తెలిశాక.. మా గ్రామాల రైతుల భూములు పంటలు కాలుష్యంతో నిండిపోతాయని ఈ గ్రామాల ప్రజలు, రైతులు అఖిలపక్షాల ఆధ్వర్యంలో వారితో కలిసి నెల రోజులనుంచి ధర్నాలు, నిరసనలు, కంపెనీ గేట్లను ధ్వంసం చేసి ఆందోళనలు చేపడుతున్నారు. సాయంత్రం అయితే కంపెనీ ముందు నుంచి వెళ్లాలంటే భయమేస్తోందని సర్వారం గ్రామ రైతులు పేర్కొంటున్నారు. రావిపహాడ్ రెవెన్యూ భూములు తక్కువగా ఉండడంతోనే రావిపహాడ్ పంచాయతీ పాలకవర్గం అనుమతులు ఇచ్చిందని ఈ గ్రామల రైతులు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ భూమిని సైతం ఉపయోగిస్తున్నట్లు రైతుల ఆరోపణ

రావిపహాడ్ గ్రామంలో సర్వే నెంబర్లు 128, 130, 132లలో 22 ఎకరాల పైగా వ్యవసాయ భూములను కొనుగోలు చేశారు. కంపెనీ నిర్మాణంకోసం 15 ఎకరాల చుట్టూ 10 అడుగుల మేర ప్రహరీ నిర్మించారు. ప్రహరీ నిర్మించాలన్నా గ్రామపంచాయతీ అధికారుల అనుమతులు ఉండాలి. కానీ అలాంటివేమి లేకుండా ఇష్టానుసారం వ్యవసాయ భూముల్లో భవనాలు, ప్రహరీలు నిర్మిస్తుంటే చుట్టుపక్క భూముల్లోకి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు.

మాజీ ప్రజాప్రతినిధుల ఇళ్లను ముట్టడిస్తాం

2022లో ఇథనాల్ కంపెనీ నిలిపివేయాలని గ్రామానికి చెందిన కొందరు యువకులు ఆందోళన చేపట్టారు. వారికి తెలియకుండా గ్రామసభ ప్రజలందరి సమక్షంలో పెట్టకుండా గతంలో ఉన్న మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామానికి చెందిన ఓ మండల నాయకుడితోపాటు మరికొందరు తమ స్వలాభంకోసం గ్రామకార్యదర్శి తీర్మాణం ఇచ్చారు. కంపెనీ ఏర్పాటుకు సహకరిస్తున్న మాజీ ప్రజాప్రతినిధుల ఇళ్లను ముట్టడిస్తామని అఖిలపక్షం నేతలు పేర్కొంటున్నారు.

వ్యవసాయ భూములకు వెళ్లాలంటే భయమేస్తుంది



ఇథనాల్ పరిశ్రమ ప్రహరీలకు ఆనుకుని ఉన్న మా భూముల వద్దకు వెళ్లాలంటే భయమేస్తుంది. పెద్ద, పెద్ద డ్రమ్ములను ఏర్పాటుచేస్తుండడంతో భవిష్యత్‌లో భూములు పంటలు పండకపోగా కాలుష్యంతో ప్రాణాలు పోతాయని ఇప్పటికే ఆందోళన చెందుతున్నాం. కంపెనీకి ఆనుకుని మా భూములున్నా, మా అభిప్రాయం తీసుకోకుండా వారి ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు చేపడుతున్నారు. ఇది సరికాదు. ఈ ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం మొదలైనప్పటి నుంచి భూములను ఎవరూ కొనుగోలు చేయడం లేదు.

-ఉప్పుల లింగమ్మ, సర్వారం, సూర్యాపేట జిల్లా

ప్రజలకు హానికలిగించే ఇథనాల్ రద్దుచేయాలి



పరిశ్రమలు నిర్మించాలంటే వాటి వెంట ఉన్న ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టిన తర్వాతే నిర్మాణాలు చేపట్టాలి. తమకు హాని ఉందని ప్రజలు ఆందోళనలు చేస్తే అధికారులు పర్యవేక్షించాలి. ఇక్కడి గ్రామాల ప్రజల అభిప్రాయం సేకరించిన తర్వాతే నిర్మించాలి. ఇథనాల్ పరిశ్రమ నిర్మాణంతో కాలుష్యంతో పల్లెలు, వ్యవసాయ భూములు నిండిపోతాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు రద్దు చేయాలి.

-మట్టిపల్లి సైదులు, అఖిలపక్ష నేత, సూర్యాపేట జిల్లా

కంపెనీ అనుమతులు రద్దు చేసే వరకూ పోరాటం



ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేసే వరకూ అఖిలపక్షం నాయకులు, ప్రజలకు మద్దతుగా విద్యార్థి సంఘాల తరఫున పోరాటం కొనసాగిస్తాం. ఈ కంపెనీ నిర్మాణం జరిగితే భవిష్యత్‌లో జరిగే పరిణామాలను ఎవరూ ఊహించలేరు. గ్రామంలో ఉన్న ప్రతీ ఒక్కరు ముందుకు కదలాలి. లేదంటే భవిష్యత్ అంధకారంలోకి వెళుతుంది. జిల్లావ్యాప్తంగా ఇప్పటికే కంపెనీ నిర్మాణం ఆపేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలను రూపొందించాం.

-సింహాద్రి, పీడీఎస్‌యూనేత, సూర్యాపేట జిల్లా

పూర్తి వివరాలు అందజేయాలని నిర్వాహకులను కోరాం

రావిపహాడ్‌లో నిర్మాణంలో ఉన్న ఎన్ఎంకే ఇథనాల్ కంపెనీకి సంబంధించిన పూర్తి వివరాలు అందజే యా లని నిర్వాహకులను కోరాం. కంపెనీ ఏర్పాటుకు అను మతి పొందిన ధ్రువీకరణ పత్రాలను రెండు, మూడు రోజుల్లో అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కంపె నీకి వ్యతిరేకంగా మాకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదు.

-సంఘమిత్ర, తహసీల్దార్, మోతె, సూర్యాపేట జిల్లా

అఖిలపక్షం ఆధ్వర్యంలో 50 కిలోమీటర్ల పాదయాత్ర

ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రావిపహాడ్, అప్పన్నగూడెం, శెట్టిగూడెం, కూడలి, సర్వారం, రామునితండాల్లో కంపెనీ వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలు నిర్వహించారు. దీంతోపాటు ఇథనాల్ నిర్మాణం జరిగితే ప్రమాదాల గురించి వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. విడతలవారీ నిరసనలో భాగంగా పెద్దఎత్తున విద్యార్థి సంఘాలు, యువకులు ముందుకెళ్తున్నారు. పరిశ్రమ నిర్మాణం ఆగే వరకూ ఈ పోరాటం ఆపేది లేదని హెచ్చరిస్తున్నారు.

కొరవడిన పర్యవేక్షణ

ఇథనాల్ పేరు వింటేనే ప్రజలు భయపడుతున్నారు. పలు రకాలుగా ఆందోళనలు చేపడుతున్నా, కలెక్టరేట్ ఎదుట ధర్నాలు చేపడుతున్నా, పత్రికల్లో కథనాలు వస్తున్నా అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఇప్పటికైనా రాష్ట్రస్థాయి అధికారులు స్పందించి కంపెనీ వల్ల కలిగే నష్టాలను పరిగణలోకి తీసుకొని కంపెనీ నిర్మాణాన్ని విరమింపజేయాలని స్థానికులు కోరుతున్నారు.

నల్లగొండ డీపీవోగా వెంకయ్య బాధ్యతలు స్వీకరణ



డీపీవో వెంకయ్యకు మొక్కను అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

నల్లగొండ టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా పంచాయతీ అధికారిగా నియమితులైన కె. వెంకయ్య ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కొంత కాలంగా జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న మురళిని కమిషనర్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించడంతో పాటు ఇప్పటి వరకు మేడ్చల్ జిల్లాలో పనిచేస్తున్న వెంకయ్యను జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆశాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు డీపీవోకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా క్రికెట్ ఛాంపియన్స్‌గా మిస్టర్ డిపెండబుల్స్



ఛాంపియన్స్ ట్రోఫీని అందుకుంటున్న మిస్టర్ డిపెండబుల్స్ జట్టు క్రీడాకారులు, కోచ్ కావలి వెంకన్న

మిర్యాలగూడ, జనవరి 5(ఆంధ్రజ్యోతి):ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ ఛాంపియన్స్‌గా మిర్యాలగూడ మిస్టర్ డిపెండబుల్స్ జట్టు నిలిచింది. ఈ సందర్భంగా ఆదివారం కోచ్ కావలి వెంకన్న మాట్లాడుతూ స్థానిక హౌసింగ్‌బోర్డులోని క్లియో గ్రౌండ్‌లో పది రోజులుగా జరుగుతున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ ఛాంపియన్స్ టోర్నమెంట్‌లో స్థానిక జట్టు మిస్టర్ డిపెండబుల్స్ అద్భుతంగా రాణించి ఛాంపియన్స్‌గా నిలిచారని తెలిపారు. 20 జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్‌గా మహేశ్, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా హరి, బెస్ట్ బౌలర్లుగా మణికిరణ్ ఎంపికయ్యారని టోర్నమెంట్ నిర్వహకులు మాజీద్, ముజాహిద్ తెలిపారు. డాక్టర్లు రోహిత్, సమీలు, సీనియర్ క్రీడాకారులు జానీపాషా, భరత్‌రెడ్డి, సాయికృష్ణ, ఆర్.ఈ వెంకన్నలు విజేతలకు బహుమతులు అందజేశారు.

త్రిఫ్ట్ పథకం కొనసాగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కన్నయ్య

మోత్కూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): చేనేత కార్మికులకు నిలిపివేసిన త్రిఫ్ట్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి కొనసాగించాలని పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూరులో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 ఏళ్ల పైబడి వారందరికి వయస్సుతో నిమిత్తం లేకుండా చేనేత భీమా వర్తింప జేయాలన్నారు. చేనేత రుణాలు మాఫీ చేసి, ఎలాంటి షరతులు లేకుండా ప్రతీ కార్మికుడికి రూ.రెండు లక్షల రుణం మంజూరు చేయాలన్నారు. నూలుపై 40 శాతం సబ్సిడీ ఇవ్వాలని, చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. వంగరి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోచం బిక్షపతి, జిల్లా రవీందర్, తాటి లక్ష్మణ్, గుర్రం అంబదాస్, జల్ది సోమయ్య, పోచం నర్సింహ, కందుల వెంకన్న, మహేశ్వరం నాగరాజు పాల్గొన్నారు.

ఏదుల-డిండి అనుసంధానానికి గ్రీన్‌సిగ్నల్

(5వపేజీ తరువాయి)

3.050 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్ నిర్మిస్తారు. మొత్తం 21.575 కిలోమీటర్ల తర్వాత ఈ నిర్మాణం దుందుభి నదిలోకి వెళుతుంది. అక్కడి నుంచి 6.325 కిలోమీటర్ల తర్వాత ఉన్న పోతిరెడ్డిపాడు చెక్‌డ్యామ్‌కు 1.5 కిలోమీటర్ల దిగువన ఉల్పర వద్ద బ్యారేజీని నిర్మిస్తారు. అయితే పోతిరెడ్డిపాడు చెక్‌డ్యామ్ స్థానంలో రబ్బర్‌డ్యాం నిర్మిస్తారు. త్వరలోనే డిజైన్లకు తుదిరూపమిచ్చి గ్లోబల్ టెండర్లు ఆహ్వానించనున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు.

పర్యావరణ అనుమతులొస్తేనే..

ఏదుల-డిండి అనుసంధానానికి, వాటి పనులు చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలిపినప్పటికీ ఈ లింక్ ద్వారా ఎలాంటి ఆటంకాల్లేకుండా నీరందాలంటే పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలకు పర్యావరణ అనుమతులు రావాల్సి ఉంది. పర్యావరణ అనుమతులొస్తేనే ఏదులకు నార్లాపూర్ నుంచి పూర్తిస్థాయి నీరందుతుందని, తద్వారా ఏదుల నుంచి డిండికి రావాల్సిన 30 టీఎంసీల నీరు సీజన్‌లో చేరుతుందని చెబుతున్నారు. పాలమూరు-రంగారెడ్డి పథకంపై జాతీయగ్రీన్ ట్రిబ్యునల్‌లో పర్యావరణ ఉల్లంఘన కేసు నమోదవడంతో, కేంద్ర పర్యావరణ శాఖ నుంచి అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ కేసు క్లియరెన్స్ కేంద్ర పర్యావరణ అనుమతుల కోసం బాధ్యతలను ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఈపీటీఆర్ఐ)కి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఇందుకోసం ఆసంస్థకు రూ.87.95లక్షల మొత్తాన్ని కూడా చెల్లించింది. ఈ అనుమతుల కోసం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంతో చర్చలు జరుపుతోంది.

ఈ క్లియరెన్సులు వస్తేనే పనులు ఎలాంటి ఆటంకాల్లేకుండా పూర్తవడంతోపాటు కేటాయింపుల మేరకు నీరు డిండి ఎత్తిపోతలకు చేరనుంది. పాలమూరు-రంగారెడ్డిలో కీలకమైన నార్లాపూర్ వద్ద ఏర్పాటు చేస్తున్న 145మెగావాట్ల సామర్థ్యంగల ఎనిమిది పంపులు పూర్తిస్థాయిలో పనిచేయాల్సి ఉండగా, కేసుల ప్రభావంతో కేవలం రెండింటినే నడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రస్తుతం ఏదుల-డిండి లింక్ పనులు చేపట్టడంతోపాటు, మరోవైపు దిగువన రిజర్వాయర్ల పెండింగ్ పనులు, పెండింగ్ భూసేకరణ పనులు, కాల్వల నిర్మాణ పనులు సమాంతరంగా చేపట్టి పూర్తి చేయాలని, అదే సమయంలో కేంద్ర అనుమతులు సాధించేలా కార్యాచరణ అమలు చేయాలని భారీ నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులకు సూచించారని ఇంజనీర్లు తెలిపారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రాజన్న గూడెం ఆడబిడ్డలు

ఊరు ఆడబిడ్డల ఆత్మీయ సమ్మేళనం

మోత్కూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు పట్టణ పరిధిలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన ఆడబిడ్డలు ఆదివారం కప్రాయపల్లి శుభం గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనం జరుపుకోవడం ఈ ప్రాంతంలో ఇదే తొలిసారి. వివాహాలు జరిగి వివిధ ప్రాంతాల్లోని అత్తవారిళ్లకు వెళ్లిన మూడు తరాల చెందిన ఆడబిడ్డలు ఒకచోట చేరి ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఊరితో తమకు అనుబంధాన్ని, వివాహానికి ముందు ఉన్న తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ వివరాలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా చెంచా గోలి, సూది దారం, బెలూన్ బ్లాస్టింగ్, డంశార్ట్స్, అంత్యాక్షరి, మ్యూజికల్ చైర్, దాండియా తదితర ఆటలు ఆడారు. పాటలు పాడారు. ఎన్నో ఏళ్ల తర్వాత తొలిసారి కలుసుకున్న వారు భావోద్వేగానికి లోనయ్యారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపి వీడ్కోలు తీసుకుని తమ సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. కార్యక్రమంలో ఊట్కూరు లక్ష్మి, రావుల ఉమాదేవి, పుచ్చకాయల రజని, పేరాల ఇందిర, ఊట్కూరి కరుణ, ఎల్దండె మంగమ్మ, ఎల్దండె ఆండాళ్లు, బండారు సుమతమ్మ, ఎన్నం జయమ్మ, పేరాల రామనర్సమ్మ, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

కిక్కిరిసిన యాద'గిరి'

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- ఉభయ క్యూలైన్లలో బారులు
- నిత్యాదాయం రూ.57.90 లక్షలు



సుదర్శన హోమం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరిగుట్ట ప్రధానాలయంలోని క్యూలైన్లలో భక్తుల రద్దీ

భువనగిరి అర్బన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి కొండ భక్తజనసందోహంగా మారింది. ఆదివారం వారాంతపు సెలవు దినం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వాహనాలపై తరలివచ్చారు. రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో కొండపైన, కింద పార్కింగ్ ప్రదేశాలు, కొండపైన బస్టాండ్ ప్రాంగణం వాహనాలతో నిండిపోగా సుమారు 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉభయ క్యూలైన్లలో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు బారులు తీరారు. స్వామివారి వీఐపీ టికెట్(రూ.150) దర్శనానికి గంట, ఉచిత దర్శనానికి మూడు గంటల సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. ప్రధానాలయం, కల్యాణోత్సవ మండపం, ఆలయ తిరువీధులు, ప్రసాద విక్రయశాల, కొండపైన, కింద బస్టాండ్లు, లక్ష్మీ పుష్కరిణి, కల్యాణ కట్ట వద్ద కూడా భక్తుల సందడి నెలకొంది.



యాదగిరిగుట్ట ఆలయ ఉత్తర తిరువీధిలో భక్తజనసమూహం

భక్తులను కొండపైకి తరలించేందుకు రద్దీకి తగినట్లు బస్సులను అధికారులు ఏర్పాటు చేయగా ఉత్తర తిరువీధిలో ఫొటోలు దిగేందుకు పోటీ పడ్డారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.57,90,951ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు. ఆలయంలో ధనుర్మాసోత్సవాలు 21వ రోజుకు చేరాయి. గోదాదేవి అమ్మవారికి ఆలయ పూజారులు పాశురం పఠించగా, అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

లక్ష్మీనృసింహుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు

సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొపిన అర్చకులు స్వయంభువులకు నిత్యపూజలు సంప్రదాయరీతిలో నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలు వైభవంగా చేపట్టారు. పాతగుట్ట స్వామి అమ్మవార్లకు నిత్య పూజలు ఘనంగా చేపట్టారు. కొండపైన శివాలయంలో శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో జరిపారు. రాత్రి మహానివేదన, శయనోత్సవాలతో ఆలయ ద్వారబంధనం చేశారు.

ఇలపై హరివిల్లు


పేర్లు నమోదు చేసుకుంటున్న నల్లగొండ పీసీ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, హెచ్‌ఆర్ ప్రతినిధి శ్రీకాంత్


పోటీల న్యాయనిర్ణేతకు కన్సోలేషన్ బహుమతి అందజేస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ త్రిపాఠి, చిత్రంలో బీఎం చంద్రశేఖర్‌రావు


నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన ముగ్గుల పోటీకి హాజరై మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, చిత్రంలో మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివా‌స్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ మారగోని నవీన్‌కుమార్‌గౌడ్, ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ దాసరి చంద్రశేఖర్‌రావు, స్పాన్సర్ నరందాస్ సైదుబాబు, ధనలక్ష్మి యాదమ్మ

ముగ్గుల పోటీలతో మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీకి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా సామాజిక అంశాల ఇతివృత్తాలను మేళవిస్తూ మహిళలు వేసిన చుక్కల ముగ్గులు అలరించాయి. అనంతరం వారు విజేతలకు బహుమతులు అందజేశారు.


ముగ్గులను పరిశీలిస్తున్న మహిళా పోలీసులు


చంటిపాపతో ముగ్గు వేస్తున్న ఓ మహిళ


ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు, యువతులు


మంత్రి వెంకట్‌రెడ్డికి, కలెక్టర్ ఇలా త్రిపాఠికి స్వాగతం పలుకుతున్న ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్‌రావు


ముగ్గు వేస్తున్న మహిళ


లక్ష్మీ ప్రసన్న 2 కె పెయింట్స్ ప్రొప్రైయిటర్, స్పాన్సర్ నరందాస్ సైదుబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న బీఎం చంద్రశేఖర్‌రావు, బ్యూరో ఇన్‌చార్జి చల్లా సాంబశివారెడ్డి, యాడ్స్ మేనేజర్ ఆందోజు కృష్ణమాచారి, సర్క్యులేషన్ మేనేజర్ ఉప్పం భాస్కర్‌రావు, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ కుర్రె రవికుమార్, సిబ్బంది శ్రీకాంత్, వెంకన్న


ముగ్గులను పరిశీలిస్తున్న స్పాన్సర్ నరందాస్ సైదుబాబు


ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు బి.అరుణ, సీహెచ్.అరుణ, జానకి


పోటీల సందర్భంగా బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు


ముగ్గులను పరిశీలిస్తున్న 'ఆంధ్రజ్యోతి' ఎడిటోరియల్ సిబ్బంది

ఆధ్యాత్మిక చింతన పెరగాలి : వీరేశం


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): యాంత్రిక జీవితం గడుపుతున్న ప్రతీ ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన పెరగాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని చిప్పలపల్లిలో ఆదివారం నిర్వహించిన హనుమాన్ ఆలయం వార్షికోత్సవానికి ఆయన హాజరై యజ్ఞంలో పాల్గొన్నారు. ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యేను అర్చకులు ఆశీర్వదించారు. అనంతరం స్వామివారికి సింధూర, పంచామృతాభిషేకాలతో అర్చించారు. అనంతరం పూజలకు హాజరై భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవంలో బండ సాగర్‌రెడ్డి, బండ అంజిరెడ్డి, అమృతారెడ్డి, బత్తిని రాంబాబు, సంగెం బిక్షమయ్య, భీంరెడ్డి మల్లారెడ్డి, దాసరి రాజు, గాయం శ్యాంసుందర్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, సత్తి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


నార్కట్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో ఆనాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

నార్కట్‌పల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1986-87 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఆనందోత్సాహాల మధ్య జరిగింది. చాలా సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు తాము కూర్చుని చదువుకున్న తరగతి గదులను కలియతిరిగారు. ఆనాటి తరగతి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఎవరెవరు ఏం చేస్తున్నారో పరిచయం చేసుకున్నారు. అకాల మరణం పొందిన ఉపాధ్యాయులు, సహ విద్యార్థులకు మౌనం పాటించారు. విద్యను బోధించి ప్రయోజకులను చేసిన ఆనాటి గురువులు ఎనుగుల అంజిరెడ్డి, భైరోజు అంజయ్య, కట్ట మోహన్‌రెడ్డి, మారేశం, వీరయ్యలను ఘనంగా సన్మానించారు. చనిపోయిన తోటి మిత్రుల కుటుంబాలకు అండగా నిలవాలని, పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు నందించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో జాకీర్ అలి, కమ్మంపాటి రాములు, శంకరాచారి, గంజి రమేష్, దాసరి వీరమల్లు, గడ్డం వెంకన్న, ఎన్నమల్ల ధర్మయ్య, శ్రీదేవి, వనజ, మంజుల, పద్మ, ఉషారాణి, మంగ, లక్ష్మి, అండాలు, జ్యోతి పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలి


సమస్యను ఎంపీ, ఎమ్మెల్యేకు వివరిస్తున్న ఐకేపీ వీవోఏలు

శాలిగౌరారం, జనవరి 5, (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలికంగా ఉన్న ఐకేపీ, వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐకేపీ వీవోఏల ఉద్యోగుల జాయింట్ కమిటీ నాయకులు కోరారు. ఈ మేరకు ఆదివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్, ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కల్లూరి రేణుకాదేవి, కట్టంగూరి పద్మ మాట్లాడుతూ తమకు కనీస వేతనం లేకపోవడంతో పని భారంతో 60 రకాల పనులు చేస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీసం వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడీ కార్డులు ఇవ్వాలని, గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి మర్శోజు పద్మ, ఆకవరం గీతారాణి, గిరిగాని పార్వతమ్మ పాల్గొన్నారు.

నేరడ ఆలయంలో వైభవంగా ధనుర్మాసోత్సవాలు

చిట్యాలరూరల్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నేరడలో శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో 44వ మార్గళి ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం 21వ రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు దేవాలయంలో తిరుప్పావై ద్రావిడ ప్రబంధ 21వ పాశురాన్ని పారాయణం గావించి మంగళనీరాజనాలు సమర్పించారు. 44వ మార్గళి ధనుర్మాసోత్సవాల పూజల సందర్భంగా భక్తులు దేవాలయంలో అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుప్పావై 21వ పాశురాన్ని పారాయణం చేశారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట

రోడ్లు, భవనాలశాఖ మంత్రి వెంకట్‌రెడ్డి

నల్లగొండలో విజయవంతంగా ముత్యాలముగ్గుల పోటీలు

(5వపేజీ తరువాయి)


విజేతలను ప్రకటిస్తున్న బ్యూరో ఇన్‌చార్జి సాంబశివారెడ్డి

అన్ని పండుగలకు ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తనతో పాటు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఏబీఎన్‌తో పాటు ఆంధ్రజ్యోతి దినపత్రిక ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతీ రోజూ ప్రచురిస్తూ ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకొస్తుందన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మూడు నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులకు చేరవేయడం కోసం విశేషంగా కృషి చేస్తున్నారని అభినందించారు. ఆదివారం జిల్లా కేంద్ర ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు నల్లగొండ మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి ఆస్పత్రిలో ప్రజలకు అందాల్సిన సేవల గురించి చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలను పెంపొందించడంతో పాటు ఐటీ అభివృద్ధి కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనేక మంచి కార్యక్రమాలు చేపడుతున్న ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణకు మరోసారి తన తరుపున, ప్రభుత్వం తరుపున అభినందనలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ఒక్కో ప్రాంతంలో ఒక పేరు ఉంటుందని, భోగి, పొంగల్ ఏదైనా దాని వెనుక ఉన్న సందర్భం మాత్రం ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండటంతో పాటు అభివృద్ధిని సాధించాలన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికలు, యువతులు ఉన్నత చదువులను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, జిల్లాకు కూడా మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.

● 'ఆంధ్రజ్యోతి' నల్లగొండ యూనిట్ బ్రాంచి మేనేజర్ దాసరి చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీకి మహిళల నుంచి ప్రతి ఏడాది విశేష స్పందన లభిస్తుందన్నారు. బ్యూరో ఇన్‌చార్జి చల్లా సాంబశివారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీ నిర్వహిస్తూ మహిళలను ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి వి.దివ్య (నల్లగొండ), ద్వితీయ బహుమతి పి.శిరీష (నల్లగొండ), తృతీయ బహుమతి ఎం.సాయిశ్రీ (నల్లగొండ)కి ఆమె అందజేశారు. అదే విధంగా ఈ ముగ్గుల పోటీకి న్యాయ నిర్ణేతలుగా బి.అరుణ, సీహెచ్.అరుణ, జానకి వ్యవహరించారు కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న 2 కె పెయింట్స్ ప్రొప్రైయిటర్, స్పాన్సర్ నరందాస్ సైదుబాబు, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ కుర్రె రవికుమార్, యాడ్స్ మేనేజర్ ఆందోజు కృష్ణమాచారి, సర్క్యులేషన్ మేనేజర్ భాస్కర్‌రావు, పీసీ ఇన్‌చార్జి పులిమామిడి మహేందర్‌రెడ్డి, సబ్ ఎడిటర్లు బాశెట్టి ప్రవీణ్, కాలారి నరసింహారావు, ఎడ్ల రాజు, బత్తిని ఎల్లేశ్వర్, ఎండీ అజీజ్, నాగరాజు, మాటూరి నరేందర్, తాడిశెట్టి లక్ష్మీనారాయణ, సుందర్, రిపోర్టర్లు కత్తుల యాదగిరి, ఉబ్బని సైదులు, గిరిప్రసాద్, చంద్రశేఖర్‌తో పాటు సిబ్బంది అల్లి వెంకన్న, అల్లి మల్లికార్జున్, ఫొటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్, ఏడీవీటీ సిబ్బంది కొప్పోలు చిరంజీవి, కృష్ణ, కొప్పు శ్రీకాంత్, గణేష్, భాస్కర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

కాంగ్రెస్‌లో పలువురు బీఆర్ఎస్ నాయకుల చేరిక


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ జడ్పీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, రాంచంద్రారెడ్డి

కనగల్, జనవరి 5: (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ జడ్పీటీసీలు నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మందడి రాంచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద ఆదివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో మండలంలోని బోయినపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాజీ ఉపసర్పంచ్‌బిచ్చాల సైదమ్మశ్రీను, మాజీ వార్డు సభ్యులు, మరో 70 కుటుంబాలకు చెందిన 150 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ఆయన సూచించారు. పాత, కొత్త నాయకులు కలిసి పని చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో నాయకులు గానూతుల రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోలి జగాల్‌రెడ్డి, వంపు ప్రేమయ్య, జానయ్య, చంద్రమౌళి, శ్రీను, శంకర్, పర్వతాలు, ఎల్లేశం, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

నకిరేకల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ప్రభుత్వం పారదర్శకంగా ఎంపిక చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాళ ప్రమీల అన్నారు. నకిరేకల్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం నిరుపేదలందరికీ ఇళ్ల మంజూరు చేయాలన్నారు. ఇళ్ల స్థలాలు లేని వారికి గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి స్థలాలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. సమావేశంలో సీపీఎం మండల అధ్యక్షుడు రాచకొండ వెంకట్‌గౌడ్, సాకుంట్ల నర్సింహ, భాస్కర్, కొప్పుల అంజయ్య, వంటెపాక కృష్ణ, నాగమణి, ఇందిర, లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయాలి

చిట్యాలరూరల్: ఇళ్లు లేని పేదల కోసం గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని సీపీఎం మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి డిమాండ్ చేశారు. మండలంలోని గుండ్రాపల్లిలో ఆదివారం డబుల్ బెడ్ రూం ఇళ్లను ఆ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్రాంపల్లిలో డబుల్ బెడ్‌ం ఇళ్లను రూ.2.86 కోట్ల వ్యయంతో నిర్మించారని, సుమారు ఏడేళ్లవుతున్నా అసంపూర్తిగా ఉండటంతో శిథిలావస్థకు చేరేలా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పూర్తి చేసిన పేదలకు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కత్తుల యాదయ్య, ఎండీ.జహంగీర్, జోగు లక్ష్మయ్య, పిన్నింటి నారాయణరెడ్డి, కూరాకుల అంజయ్య, రత్నం యాదయ్య, బుస్సు అశోక్, ఎండి. షైదిన్, గరిషె వెంకటేష్, సర్గాల అశోక్, శేఖర్, జంగయ్య పాల్గొన్నారు.

నేస్తంకు తోడ్పాటునందిస్తా

● *సినీహీరో వెంకటేష్ హామీ*

నార్కట్‌పల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): నేస్తం స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన తోడ్పాటు నందిస్తానని సినీ హీరో వెంకటేష్ హామీ ఇచ్చారని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు టీజీ లింగంగౌడ్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని హీరో వెంకటేష్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నేస్తం బ్రోచర్‌ను అందజేయగా పరిశీలించి అభినందించినట్లు లింగంగౌడ్ తెలిపారు. భవిష్యత్తులో నేస్తం సేవలకు తన సహకారం ఉంటుందని తెలియజేసినట్లు తెలిపారు. ఆయన వెంట నేస్తం తమిళనాడు రాష్ట్ర ఇన్‌చార్జి గండి సృజన్ ఉన్నారు.

హనుమాన్ దీక్ష స్వాముల ఇరుముడి

నార్కట్‌పల్లి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి పట్టణంలో ఆదివారం హనుమాన్ దీక్ష స్వాముల ఇరుముడి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో శ్రీమద్దిమడుగు అభయాంజనేయ స్వామి పూజా విధానంతో కూడిన హనుమాన్ చాలీసా దండకం, భజన కీర్తనలతో ముద్రించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురుస్వామి నడింపల్లి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ యువత హిందూ భావజాలాన్ని అలవర్చుకోవాలని కోరారు. ముందు హిందూ భావజాలాన్ని వ్యాప్తిచేసే మరిన్ని పుస్తకాలను ముద్రిస్తామని అన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

పెద్దమ్మ గుడి నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండటౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పెద్దబండ 20వ వార్డులో నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మతల్లి (ముదిరాజ్) దేవాలయ నిర్మాణ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా బోళ్ల వెంకట్‌ముదిరాజ్, ఉపాధ్యక్షుడు గంగనబోయిన నర్సింహ్మముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోళ్ల నరేష్‌ముదిరాజ్, కోశాధికారి మద్రి భరత్‌ముదిరాజ్, గౌరవసలహాదారులుగా కట్ల యాదయ్య, బోళ్ల రమేష్, పెద్దబోయిన కృష్ణయ్య, బోళ్ల వెంకన్న, బోళ్ల వెంకటేశ్వర్లు, బోళ్ల శ్రీనివాస్, సహాయకార్యదర్శి ఆకిటి శివ, కార్యదర్శులు తపాటి శంకర్, బోళ్ల అంజి, మేడిశెట్టి నరేష్, కమిటీ సభ్యులుగా చిన్న, పద్మయ్య, నాగరాజు, జశ్వంత్, అశోక్, ఉపేందర్, లింగమ్మ, యాదమ్మలను ఎన్నుకున్నారు.

జెర్సీల అందజేత


నార్కట్‌పల్లి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో ఇందిరమ్మ కాలనీకి చెందిన రెబల్ క్రికెట్ టీం సభ్యులకు మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి జెర్సీ (టీషర్టు)లను ఆదివారం బహూకరించారు. కార్యక్రమంలో దండు రవి, బొల్లెద్దు సైదులు, దండు శ్రీను, శంకరయ్య, మాదగోని సైదులు, శంకరయ్య, శ్రీను, జయరాం, సురేష్, గణేష్, చింటు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలి

శాలిగౌరారం జనవరి 5, (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో నైపుణ్యాన్ని క్రీడాకారులు పెంచుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకుడు నూక కిషోర్‌యాదవ్ అన్నారు. మండలంలోని పెర్కకొండారం గ్రామంలో ఆదివారం ఉమ్మడి జిల్లా క్రికెట్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటుతూ పోటీల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. పది రోజుల పాటు జరిగే క్రీడలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వేముల బాలరాజు, శెగ్గం శంకర్, మంగదుడ్ల శ్రీనివాస్, టోర్నమెంట్ ఆర్గనైజర్లు నూక మిత్రసేన్ యాదవ్, దేవరకొండ వెంకన్న, శ్రీలం రమేష్, దండెపల్లి శివ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత

● *రూ.1.20 లక్షలతో పిండి, కారం గిర్ని ఏర్పాటు*


స్నేహితునికి ఏర్పాటు చేసిన పిండి, కారంగిర్ని వద్ద పూర్వ విద్యార్థులు

నాంపల్లి, జనవరి5 (ఆంధ్రజ్యోతి): స్నేహితుని కుటుంబానికి చేయూత అందించడం అభినందనీయమని ఎస్‌ఐ శోభన్‌బాబు అన్నారు. మండలంలోని మేళ్లవాయి గ్రామానికి చెందిన అబ్బనబోయిన దశరథ హైదరాబాద్‌లో కూలీపనికి వెళ్లగా రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒక కాలు, ఒక చెయ్యి పనిచేయడం లేదు. విషయం తెలుసుకున్న అతనితో పాటు జడ్పీహెచ్‌ఎస్ పసునూరులో చదువుతున్న 2010-11కు చెందిన పూర్వ విద్యార్థులు స్నేహభావాన్ని చాటారు. అందరూ కలిసి రూ. 1.20లక్షలతో రేకులతో డబ్బా ఏర్పాటు చేసి కారం, పిండిగిర్నీని కొనుగోలు చేశారు. ఆదివారం ఎస్‌ఐ శోభన్‌బాబుతో ప్రారంభించి స్నేహితుడు దశరథకు అప్పగించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకట్, శ్రీశైలం, వెంకన్న, నరేష్, గిరి, చరణ్, యాదగిరి, సత్యనారి, సంజీవరాత, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కనగల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కనగల్ మండలంలోని రేగట్టె గ్రామానికి చెందిన గజమల్ల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబసభ్యులకు మృతుడి స్నేహితులు, టెంపుల్ టీం సభ్యులు ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని బాధిత కుటుంబానికి వారు భరోసా కల్పించారు. కార్యక్రమంలో కారింగు సతీష్, రాజు, గణేష్, సయ్యద్, నాగరాజు, అశోక్, వెంకన్న పాల్గొన్నారు.

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కినలెస్
యాదాద్రి	రూ.117	190	210
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.130	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 । కనిష్ఠం 18.0



మొదటి బహుమతి రావడం ఆనందంగా ఉంది

– వజ్జ దివ్య, మొదటి బహుమతి విజేత, నల్లగొండ జిల్లా

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో తానుమొదటిసారి పాల్గొని ప్రథమ బహుమతికి ఎంపిక కావడం సంతోషంగా ఉంది. ప్రతి ఏటా సంక్రాంతి పండుగకు ఆంధ్రజ్యోతి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మహిళలను ప్రోత్సహించడం ఆనందంగా ఉంది. ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా ను. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. చదువు, ఉద్యోగం, ఉపాధి అ వకాశాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది.





అత్తమ్మ నేర్పిన ముగ్గులతో గెలిచాను

– కూకుట్ల సువార్త, ప్రథమ బహుమతి, సూర్యాపేట జిల్లా

పెళ్లికి ముందు అంతగా ముగ్గులు రావు. పెళ్లి తర్వాత అత్తమ్మ ముగ్గులు నేర్పింది. ఆమె నేర్పిన ముగ్గును పోటీల్లో వేశాను. ప్రథమ బహుమతి రావడం ఆనందంగా ఉంది. గతంలో రెండు, మూడు సార్లు పాల్గొన్నా.. ఈసారీ గెలవడం సంతోషంగా ఉంది.





మహిళలను ప్రోత్సహించడం అభినందనీయం..

– విజయలక్ష్మి, ప్రథమ బహుమతి,యాదాద్రి భువనగిరి జిల్లా

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి, మహిళలను ప్రోత్సహించడం అభినందనీయం. ప్రతీ సంవత్సరం ముగ్గుల పోటీల్లో పాల్గొంటున్నా. ఇప్పటికే ద్వితీయ, తృతీయ బహుమతులు కూడా వచ్చాయి. మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తేనే భవిష్యత్ బాగుంటుంది.



జిల్లాకేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ముగ్గులు వేస్తున్న మహిళలు

ముగ్గులను తన సెల్‌ఫోన్‌లో బంధిస్తున్న యువతి

ఇలపై హరివిల్లు

» ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు » ఉత్సాహంగా ముగ్గులువేసిన మహిళలు
» జిల్లాలో వైభవంగా పోటీలు » సంస్కృతీసంప్రదాయాలు...సామాజిక అంశాల మేళవింపు

వజ్జ దివ్యకు ప్రథమ బహుమతి అందజేస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, 'ఆంధ్రజ్యోతి' బ్రాంచ్ మేనేజర్ దాసరి చంద్రశేఖర్‌రావు, యాడ్ మేనేజర్ కృష్ణమాచారి, స్పాన్సర్ నరందాసు సైదుబాబు, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి

ఇలపై హరివిల్లు వెలిసింది. మహిళామణుల మునివేళ్లనుంచి జాలువారిన తీరొక్క చుక్క.. అందమైన రంగవల్లిగా రూపు దిద్దుకొని చూడముచ్చటగా మంత్రముగ్ధుల్ని చేసింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా.. సామాజిక అంశాల ఇతివృత్తాలను మేళవిస్తూ మహిళలు వేసిన చుక్కల ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఆదివారం జిల్లా కేంద్రంలో "ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల పోటీలు... గార్డెనింగ్ పార్ట్‌నర్ క్రాఫ్ట్‌వారి పెర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా(ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్)... లక్ష్మీ ప్రసన్న 2కే పెయింట్స్" సహకారంతో ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

– (నల్లగొండ-ఆంధ్రజ్యోతి)



సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడేలా 'ఆంధ్రజ్యోతి -ఏబీఎన్' ముత్యాలముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఆదివారం "ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల పోటీలు... గార్డెనింగ్ పార్ట్‌నర్ క్రాఫ్ట్‌వారి పెర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగిసెల్ వారి సెల్సియా(ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్), లక్ష్మీ ప్రసన్న 2కే పెయింట్స్" ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గత 25 సంవత్సరాలుగా ప్రతీ సంవత్సరం జిల్లా కేంద్రాల్లో అక్కా చెల్లెళ్ల, ఆడపడుచుల కోసం ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్న ఏకైక చానల్, ఏకైక దినపత్రిక 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' అని అన్నారు. మంచి పండుగ వాతావరణంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత..

– మిగతా 8వ పేజీలో...



ముగ్గు వేస్తున్న చిన్నారి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3.60 లక్షల ఎకరాలకు సాగునీరందించే డిండి ఎత్తిపోతల పథకం పనులు ఇక వేగవంతంకానున్నాయి. ఈ పథకానికి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన ఏదుల రిజర్వాయర్‌నుంచి సాగునీటిని అందించే పనులను చేపట్టడానికి ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. శనివారం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో ఈ మేరకు ఈ పనులు చేపట్టేందుకు రూ.1800కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు ఆహ్వానించాలని కేబినెట్‌లో నిర్ణయించారు. ఈ పనులకు టెండర్లు పిలవడంతోపాటు, ప్రాజెక్టుకు అవసరమైన పర్యావరణ అనుమతులకోసం, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పూర్తిచేసేందుకు సమాంతరంగా కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ నిర్ణయించింది.

– (ఆంధ్రజ్యోతిప్రతినిధి-నల్లగొండ)

ఏదుల-డిండి అనుసంధానానికి గ్రీన్ సిగ్నల్



» లైన్ అలైన్‌మెంట్‌కు కేబినెట్ ఆమోదం
» రూ.1800కోట్లతో టెండర్లు పిలిచేందుకు సమ్మతి
» పర్యావరణ అనుమతులూ వస్తే డిండి లిఫ్ట్‌కు సాఫీగా నీళ్లు
» అనుసంధానం, పెండింగ్ పనులు, పర్యావరణ అనుమతుల కృషికి సమాంతరంగా పనులు చేపట్టాలని నిర్ణయం

ఏదుల రిజర్వాయర్ నుంచి ఉల్పర బ్యారేజీవరకు అవసరమయ్యే లైన్ డిజైన్లకు మంత్రివర్గం శనివారం ఆమోద ముద్రవేసింది. వీటి నిర్మాణాలకు రూ.1800 కోట్ల అంచనాతో టెండర్లు పిలవాలని నీటిపారుదల శాఖ ప్రతిపాదనలను ఆమోదించింది. ఈనిర్మాణంలో భాగంగా ఏదుల రిజర్వాయర్ నుంచి 800 మీటర్ల అప్రోచ్ ఛానల్, 2.525 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్, తొమ్మిది మీటర్ల డయాతో 16 కిలోమీటర్ల టన్నెల్, మళ్లీ..

– మిగతా 7వ పేజీలో...



జిల్లా ఆస్పత్రి సిబ్బంది డిప్యుటేషన్ రద్దు చేస్తాం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ టౌన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్ర ఆస్పత్రి వైద్య సిబ్బంది డిప్యుటేషన్ రద్దు చేస్తామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో తాత్కాలిక భవన పనుల నిర్మాణానికి ఆదివారం భూమి పూజచేశారు. గర్భస్థ పరీక్షల నిమిత్తం ప్రతిరోజూ ఆస్పత్రికి వచ్చే గర్భిణులు, ప్రసవానికి ముందు ఆసుపత్రిలో చేరే వారు, వారి సహాయకులకు అనువుగా ఉండేందుకు తాత్కాలికంగా ఈ కేంద్రం నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి ఆసుపత్రిలోని పలు వార్డులు, విభాగాలను పరిశీలించారు. పోస్ట్‌నేటల్ వార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోస్ట్‌నేటల్ వార్డులో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏసీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసవం తర్వాత తల్లీ, బిడ్డల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు, ఇతర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఈ వార్డు ఉపయోగపడుతుందన్నారు. ఇందులో భాగంగా అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆస్పత్రిలో పనిచేసే పలువురు డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఇతర ప్రాంతాల్లో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నారని తెలుసుకున్న మంత్రి ఆస్పత్రి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిలోనే పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గైనిక్, జనరల్ సర్జన్, స్టాఫ్ నర్సుల కొరతను తీరుస్తామని ఆసుపత్రి యాజమాన్యానికి తెలిపారు. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో 60 మందికి డిప్యూటేషన్‌పై ఉన్నారని కలెక్టర్ తెలిపారని, వెంటనే సంబంధిత మంత్రి ద్వారా జాబితా తెప్పించుకొని వాటిని రద్దు చేస్తామని తెలిపారు. అవసరమైతే కొత్త రిక్రూట్‌మెంట్ ద్వారా నియమాకాలు చేపడతామని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మంచి సేవలు అందించే డాక్టర్‌కు ప్రతినెలా రూ. 15వేల పారితోషికం ఇచ్చే విధంగా ఇది వరకే ప్రకటించినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జీజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ నగేష్, డాక్టర్ వందన, డాక్టర్ స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్ర ఆస్పత్రిలో అధికారులతో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

గిరిజన, ఆదివాసీలు చైతన్యంకావాలి

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

నాగార్జునసాగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గిరిజన, ఆదివాసీలు చైతన్యం కావాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీ విజయ విహార్ అతిథి గృహంలో ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించే అఖిల భారత గిరిజన ఆదివాసీల కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణా తరగతులను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ కొప్పుల రాజు, ఎంపీలు బలరాం నాయక్, రఘువీర్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గిరిజన ఆదివాసీల అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు, వారిని చైతన్యపరచడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. సాగర్‌లో వారం రోజులపాటు జరిగే శిక్షణ పొందిన నేతలు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయిలో గిరిజన ఆదివాసీలకు అవగాహన కల్పించాలన్నారు. గిరిజన, ఆదివాసీలు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత ఉద్యోగాలు పొందాలన్నారు. బౌద్ధమతానికి నిలయంగా ఉన్న సాగర్‌లో ఇలాంటి శిక్షణా తరగతులు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. దేశంలో గిరిజనులు, ఆదివాసీలకోసం కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.

దేశ సంపద సంపన్నవర్గాలకు.. : మహేష్‌కుమార్ గౌడ్

దేశంలో ఉన్న విలువైన సంపదను కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సంపన్న వర్గాలకు కట్టబెట్టాలని చూస్తోందని, అలాంటి ప్రయత్నం జరగకుండా వ్యతిరేకించే శక్తి ఒక్క రాహుల్ గాంధీకే ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర ఏర్పాటులో గిరిజన ఆదివాసీల పాత్ర కీలకమైందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు గిరిజన ఆదివాసీలకోసం అనేక చట్టాలను అమలు చేసిందన్నారు. జల్, జంగిల్, జమీన్ నినాదానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఈ నినాదంతో రాహుల్ గాంధీ పాదయాత్ర కూడా చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే పీసా చట్టం వచ్చిందన్నారు. గిరిజన, ఆదివాసీల హక్కులకోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే రోల్ మోడల్‌గా మారిందన్నారు. ఆదివాసీల హక్కులను బీజేపీ, బీఆర్ఎస్‌లు హరించివేస్తున్నాయన్నారు. మతం పేరుతో ఓట్లు అడుక్కునే..

– మిగతా 6వ పేజీలో...

ఇలపై హరివిల్లు


పేర్లు నమోదు చేసుకుంటున్న నల్లగొండ పీపీ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, హెచ్ఆర్ ప్రతినిధి శ్రీకాంత్


ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు, యువతులు


మంత్రి వెంకట్‌రెడ్డికి, కలెక్టర్ ఇలా త్రిపాఠికి స్వాగతం పలుకుతున్న ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్‌రావు


పోటీల న్యాయనిర్ణేతకు కన్సోలేషన్ బహుమతి అందజేస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ త్రిపాఠి, చిత్రంలో బీఎం చంద్రశేఖర్‌రావు


ముగ్గు వేస్తున్న మహిళ


నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన ముగ్గుల పోటీకి హాజరై మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, చిత్రంలో మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ మారగోని నవీన్‌కుమార్‌గౌడ్, ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ దాసరి చంద్రశేఖర్‌రావు, స్పాన్సర్ నరందాస్ సైదుబాబు, ధనలక్ష్మి యాదమ్మ

ముగ్గుల పోటీలతో మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీకి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా సామాజిక అంశాల ఇతివృత్తాలను మేళవిస్తూ మహిళలు వేసిన చుక్కల ముగ్గులు అలరించాయి. అనంతరం వారు విజేతలకు బహుమతులు అందజేశారు.


ముగ్గులను పరిశీలిస్తున్న మహిళా పోలీసులు


చంటిపాపతో ముగ్గు వేస్తున్న ఓ మహిళ


లక్ష్మీ ప్రసన్న 2 కె పెయింట్స్ ప్రొప్రైటర్, స్పాన్సర్ నరందాస్ సైదుబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న బీఎం చంద్రశేఖర్‌రావు, బ్యూరో ఇన్‌చార్జి చల్లా సాంబశివారెడ్డి, యాడ్స్ మేనేజర్ అందోజు కృష్ణమాచారి, సర్క్యులేషన్ మేనేజర్ ఉప్పం భాస్కర్‌రావు, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ కుర్రె రవికుమార్, సిబ్బంది శ్రీకాంత్, వెంకన్న


ముగ్గులను పరిశీలిస్తున్న స్పాన్సర్ నరందాస్ సైదుబాబు


ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు బి.అరుణ, సీహెచ్.అరుణ, జానకి


పోటీల సందర్భంగా బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు


ముగ్గులను పరిశీలిస్తున్న 'ఆంధ్రజ్యోతి' ఎడిటోరియల్ సిబ్బంది

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి


కేసీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి జగదీ‌ష్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

దేవరకొండ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సూచించారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డి, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్ కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ తమతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారని రవీంద్ర కుమార్ తెలిపారు.

ఏబీవైఎం మహిళా నేతగా మల్లేశ్వరి


కొంద్ర మల్లేశ్వరీశ్రీశైలం యాదవ్‌కు నియామక పత్రం అందిస్తున్న రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీదేవి యాదవ్

దేవరకొండ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): అఖిల భారత యాదవ మహాసభ (ఏబీవైఎం) రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా దేవరకొండకు చెందిన కొంద్ర మల్లేశ్వరీశ్రీశైలంయాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో జరిగిన ఆ సంఘం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి యాదవ్ ఆదివారం నియామకపత్రం అందజేశారు. సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి ప్రముఖుల పరామర్శ


నర్సిరెడ్డి తల్లి భాగ్యమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, తదితరులు

మాడ్గులపల్లి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తల్లి భాగ్యమ్మకు పలువురు నేతలు నివాళులర్పించారు. భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి ఆదివారం చర్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటం వద్ద వేర్వేరుగా పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జెర్రిపోతుల రాములుగౌడ్, సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు మారుతి వెంకట్‌రెడ్డి, అలుగుబెల్లి శ్రీనివసారెడ్డి, సాలయ్య, చింతకాయల సైదులు, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. జూలకంటి వెంట సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పాదూరి శశిధర్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, మంగారెడ్డి, వినోద్‌నాయక్ ఉన్నారు.

అన్నదానం అభినందనీయం

హాలియా, జనవరి 5(ఆంధ్రజ్యోతి): వృద్ధులు, దివ్యాంగులు, అనాథలు, యాచకులకు మధ్యాహ్నం అన్నదాన ప్రసాద వితరణ చేపట్టడం అభినందయమని కాంగ్రెస్ పార్టీ నేత మలిగిరెడ్డి లింగారెడ్డి అన్నారు. హాలియా బస్టాండ్‌లో కాంగ్రెస్ యువ నేత తారి నాగయ్య ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్నిఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి రోజు నిర్వహిస్తామని అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జాను, మదర్, అంజి, రాంబాబు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నాగార్జునసాగర్, జనవరి5(ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి సొంత నిధుల నుంచి దివ్యాంగులకు సమకూర్చిన ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను ఆదివారం స్థానిక విజయవిహార్ అతిథి గృహంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీను, మునినాయక్, నాగేశ్వర్‌నాయక్, పాండునాయక్, హరినాయక్, నాగేం దర్‌నాయక్, శంకర్ నాయక్, కృష్ణనాయక్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో ఘన స్వాగతం

కొండమల్లేపల్లి, (ఆంధ్రజ్యోతి):నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్న అఖిలభారత గిరిజనులు, ఆదివాసీల శిక్షణ తరగతులకు వెళ్తున్న కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం కొండమల్లేపల్లిలోని పాలకేంద్రం అతిథి గృహంలో కొద్దిసేపు ఆగారు. వీరికి ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. దీపాదాస్‌మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ ఎమ్మెల్యే బాలునాయక్, కాంగ్రెస్ నేతలు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ సీనియర్‌నేత ఎంఏ.సిరాజ్‌ఖాన్, పీసీసీ సభ్యుడు డాక్టర్ వేణుధర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు వేమారెడ్డి, హరికృష్ణ ఉన్నారు.


దివ్యాంగులకు ఎలక్ట్రికల్ సైకిళ్లను పంపిణీ చేస్తున్న దీపాదాస్‌మున్షీ, మహేష్‌కుమార్ గౌడ్, చిత్రంలో మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బాలునాయక్, బీఎల్ఆర్, జయవీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్

చేరిక: బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఏకుల రాజారావు ఆదివారం కొండమల్లేపల్లిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే బాలునాయక్ సమ క్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు మహేష్‌కుమార్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పూర్తి చేయాలి : సీపీఎం

మిర్యాలగూడ రూరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలగడప, కొత్తగూడెం, లావుడితండాల్లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి అర్హులకు అందించాలని సీపీ ఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. ఆయా గ్రామాల్లో అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇళ్లు వస్తాయని పేదలు ఎదురు చూస్తున్నారని వెంటనే అర్హులకు డబుల్‌బెడ్‌రూమ్‌లు అందించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, గూడా నాగేంద్రప్రసాద్, గోవిందరెడ్డి, కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, పాపయ్య, శ్రీను, పాల్గొన్నారు.


ఆలగడపలో మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేష్

షరతులు లేకుండా 'రైతుభరోసా' అందించాలి


సమావేశంలో మాట్లాడుతున్న నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి

వేములపల్లి, జన వరి 5(ఆంధ్రజ్యోతి): సాగుచేసిన ప్రతి రైతు కు ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా అందించాలని బీఆర్ ఎస్ మండల అధ్యక్షు డు నామిరెడ్డి కరు ణాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చి 14 నెలలు గడిచి నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల్లో ఏ ఒక్కటిని అమలు చేయక పోవడం బాధాకరమన్నారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయడంలోనూ, రైతుభరోసాను రైతులకు అందించడంలోనూ కాంగ్రెస్ పూర్తిగా విఫలమైం దన్నారు. రుణమాఫీ కాని రైతులు నేటికీ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని, కాని ప్రభుత్వం నుంచి ఇప్పటికీ స్పష్టమై న హామీ రాలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు పేరుతో సకాలంలో నిధులు అందించారన్నారు. సంక్రాంతికి అమలు చేస్తామన్న రైతు భరోసా జనవరి 26కు అందిస్తామనడం ప్రభుత్వ మోసపూరిత వాగ్దానానికి నిదర్శనమన్నారు. జనవరి 26కు అయినా రెండు పంటలకు రూ.15వేల రైతు భరోసాను అంది ంచి హామీని నిలుపుకోవాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేష్‌గౌడ్, చిర్ర మల్లయ్యయా దవ్, మ జ్జిగపు సుధాకర్ రెడ్డి, కాట్రగడ్డ గోపాల్‌రావు, గౌరు శ్రీనివాస్, సైదిరెడ్డి, సందీప్, నాగరాజు, వెంకట్‌రెడ్డి, శంకర్, నగేష్, నాగయ్య, లింగారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట

రోడ్లు, భవనాలశాఖ మంత్రి వెంకట్‌రెడ్డి

నల్లగొండలో విజయవంతంగా ముత్యాలముగ్గుల పోటీలు

(5వపేజీ తరువాయి)

అన్ని పండుగలకు ప్రోత్సాహం అందిస్తుందని అ న్నారు. ఇలాంటి కార్యక్రమాలను తనతో పాటు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఏబీఎన్‌తో పాటు ఆంధ్రజ్యోతి దినపత్రిక ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతీ రోజూ ప్రచురిస్తూ ప్రభు త్వం దృష్టికి కూడా తీసుకొస్తుందన్నారు. నల్లగొండ జి ల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మూడు నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులకు చేరవేయడం కోసం విశేషంగా కృషి చేస్తున్నారని అభినందించారు. ఆదివారం జిల్లా కేంద్ర ఆసుపత్రిని సందర్శించి న సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు నల్లగొం డ మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి ఆస్పత్రిలో ప్రజలకు అందాల్సిన సేవల గురించి చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలను పెంపొందించడంతో పాటు ఐటీ అభివృద్ధి కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనేక మంచి కార్యక్రమాలు చేపడుతున్న ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణకు మరోసారి తన తరుపున, ప్రభు త్వం తరుపున అభినందనలు తెలిపారు.


విజేతలను ప్రకటిస్తున్న బ్యూరో ఇన్‌చార్జి సాంబశివారెడ్డి

ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ఒక్కో ప్రాంతంలో ఒక పేరు ఉంటుందని, భోగి, పొంగల్ ఏదైనా దా ని వెనుక ఉన్న సందర్భం మాత్రం ప్రతి ఒక్క రూ సంతోషంగా ఉండటంతో పాటు అభివృద్ధిని సాధించాలన్నారు. నూతన సంవ త్సరంలో జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికలు, యువతులు ఉన్నత చదువులను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, జిల్లాకు కూ డా మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.

● 'ఆంధ్రజ్యోతి' నల్లగొండ యూనిట్ బ్రాంచి మేనేజర్ దాసరి చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీకి మహిళల నుంచి ప్రతి ఏడాది విశేష స్పందన లభిస్తుందన్నారు. బ్యూరో ఇన్‌చార్జి చల్లా సాంబశివారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీ నిర్వహిస్తూ మహిళలను ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి వి.దివ్య (నల్లగొండ), ద్వితీయ బహుమతి పి.శిరీష (నల్లగొండ), తృతీయ బహుమతి ఎం.సాయిశ్రీ (నల్లగొండ)కి ఆమె అందజేశారు. అదే విధంగా ఈ ముగ్గుల పోటీకి న్యాయ నిర్ణేతలుగా బి.అరుణ, సీ హెచ్.అరుణ, జానకి వ్యవహరించారు కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న 2 కే పెయింట్స్ ప్రొప్రైటర్, స్పాన్సర్ నరందాస్ సైదుబాబు, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ కుర్రె రవికుమార్, యాడ్స్ మేనేజర్ అందోజు కృష్ణమాచారి, సర్క్యులేషన్ మేనేజర్ భాస్కర్‌రావు, పీసీ ఇన్‌చార్జి పులిమామిడి మహేందర్‌రెడ్డి, సబ్ ఎడిటర్లు బాశెట్టి ప్రవీణ్, కాలారి నరసింహారావు, ఎడ్ల రాజు, బత్తిని ఎల్లేశ్వర్, ఎండీ అజీజ్, నాగరాజు, మాటూరి నరేందర్, తాడిశెట్టి లక్ష్మీనారాయణ, సుందర్, రిపోర్టర్లు కత్తుల యాదగిరి, ఉబ్బని సైదులు, గిరిప్రసాద్, చంద్రశేఖర్‌తో పాటు సి బ్బంది అల్లి వెంకన్న, అల్లి మల్లిఖార్జున్, ఫొటోగ్రాఫర్ ము చ్చర్ల విజయ్, ఏడీవీటీ సిబ్బంది కొప్పోలు చిరంజీవి, కృష్ణ, కొప్పు శ్రీకాంత్, గణేష్, భాస్కర్ పాల్గొన్నారు.

సమాచారం

నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

పెద్దఅడిశర్లపల్లి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పీఏపల్లి, గుడిపల్లి మండలాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద గల మణికంఠ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం ఉదయం 9:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్‌రెడ్డి తెలిపారు. సమావేశానికి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ హాజరుకానున్నట్లు తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కొండమల్లేపల్లి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్, బుడిగె వెంకటేష్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లిలో ఎస్ఎఫ్ఐ డివి జన్ కమిటీ ఆధ్వర్యంలో కస్తూర్బాగాంధీ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించి మాట్లా డారు. సమగ్రశిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మంజుల, నందిని,మౌనిక, మల్లేశ్వరి,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ

హాలియా, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డికి పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, కుందూరు వెంకట్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్ అలుగుల రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి, కోట నాగిరెడ్డి, మజారుద్దీన్, నామిని సుధాకర్ ఉన్నారు.

జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఆల్ఫా స్కూల్ విద్యార్థుల ప్రతిభ

త్రిపురారం జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన ఆల్ఫా పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చాటారు. జిల్లా కేంద్రంలో ఈనెల 3,4 తేదీల్లో 2024-25 బాల వైజ్ఞానిక ప్రద ర్శనలో భాగంగా సైన్స్, గణితం, పర్యావరణ విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎ.సౌమ్య ట్రాన్స్ పోర్టేషన్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో, ఎస్‌కే. సునైన వేస్ట్ మేనేజ్‌మెంట్ విభాగంలో జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతులను సాధించారు. అలాగే ఎస్‌కే సమీర్, మహాదేవ్‌రెడ్డి, అనీష్ వర్మ ద్వితీయ బహుమతి సాధించారు. గణిత, నేచురల్ ఫా ర్మింగ్ విభాగంలో యాక్షిత, వేదాంత్ జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. దీంతో వారు రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పో టీలకు ఎంపికైనట్లుహెచ్ఎం సలీం తెలిపారు.

లయన్స్‌క్లబ్ సేవలను విస్తృతం చేస్తాం

దేవరకొండ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): దేవరకొండ నియోజకవర్గ పరిధిలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను దేవరకొండ లయన్స్‌క్లబ్‌కు రీజినల్ స్థాయిలో ఉత్తమ అవార్డు వచ్చినట్లు దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ తెలిపారు. ఆదివారం దేవరకొండలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అవార్డులతో మరింత సేవ కార్యక్రమాలు చేపడతామన్నారు.